

రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 37
సహర్
ఉ॥ 04 : 57

## అన్ని చెక్ పోస్టుల్లో తనిఖీలు ముమ్మరం చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకట్రావు



మధ్యపేజీలో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 28, మార్చి 2024 16 పేజీలు



# క్షీణించిన భూగర్భ జలాలు

- అలుముకున్న కరువు ఛాయలు
- నీటి ఎద్దడి నివారణకు చర్యలు
- ప్రత్యేక నిధులు విడుదల

ప్రభాతవార్త, సూర్యాపేట : ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఎండల తీవ్రత రోజు రోజుకు పెరుగుతుంది. జనవరి మాసం నుంచే ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో భూగర్భ నీటిమట్టం క్షీణిస్తుంది. ఈ క్రమంలో కరువు ఛాయలు నెలకొంటున్నాయి. మార్చిలోనే భూగర్భ జలాలు క్షీణించడంతో ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితులు ఎలా ఉంటాయోనని ఊహించుకుని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. భూగర్భ నీటిమట్టం క్షీణించడంతో ఇప్పటికే గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఏర్పడింది. ఈ యాసంగి సీజన్‌లో వరి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. వర్షాలు లేక ప్రాజెక్టులు నిండక సాగునీటి వనరులు లేకపోవడంతో వరిపైర్లు ఎండిపోయి పంట దిగుబడి తగ్గి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. ఈ క్రమంలో భూగర్భనీటి మట్టం అడుగంటడంతో త్రాగునీటి సమస్య ఏర్పడింది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఫిబ్రవరి, మార్చి నాటికి ఐదు అడుగుల మేర భూగర్భ నీటిమట్టం తగ్గిందని అధికారులు అంటున్నారు.



# మంత్రి ఉత్తమ్ కృషితో అభివృద్ధిపథంలో హుజూర్‌నగర్



- 2,160 పేదల ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం
- నియోజకవర్గంలో అన్ని రహదారులు బీటీ రోడ్లుగా మార్పు
- హుజూర్‌నగర్ పట్టణంలో ప్రధాన రహదారి, పైప్‌లైన్ పనులు ముమ్మరం
- నూతనంగా 2 లిఫ్టుల నిర్మాణాలకు రూ.71.53 కోట్ల ఖర్చుతో రైతులకు చేయూత
- జిల్లాలోనే అభివృద్ధిలో ముందు వరుసలో హుజూర్‌నగర్




హుజూర్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త : రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి కృషితో కోట్లాది రూపాయల నిధులతో హుజూర్‌నగర్ పట్టణ, నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. కోట్లాది రూపాయలతో నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అభివృద్ధి నిధుల వరదతో హుజూర్‌నగర్ ఉత్తమ నియోజకవర్గంగా అన్ని రంగాలలో అభివృద్ధి పనులతో ముందుకు దూసుకు వెలుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే హుజూర్‌నగర్ అనేక కోట్లరూపాయలతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ఇక్కడ చేపట్టనుండటంతో నియోజకవర్గ ప్రజలు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు.

2వ పేజీలో...



- ఫోర్టిఫైడ్ బియ్యంపై అవగాహన లేక అమ్మేస్తున్నారు
- రక్త హీనతను కొంత వరకు అధిగమించవచ్చు



# ఫోర్టిఫైడ్ బియ్యం... పోషకాల గని



చిట్యాల రూరల్, ప్రభాతవార్త: రేషన్ బియ్యాన్ని రూ. 15 నుంచి రూ. 20లకు ఆశపడి దళారులకు అమ్ముకుంటున్నారా.... అయితే మీరు మంచి పోషకాలను కోల్పోయి ఆసుపత్రుల్లో వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని పౌరసరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు. జాతీయ పోషకాహార సంస్థ ఇదే విషయాన్ని మరోసారి స్పష్టం చేసింది. అవగాహన లేక కొందరు లబ్దిదారులు ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యాన్ని దళారులకు అమ్ముకుంటున్నారు. దీంతో ఆహార భద్రత ద్వారా పోషకాహార భద్రత కల్పించాలనుకున్న ప్రభుత్వం లక్ష్యం నీరుగారుతోంది. గత సంవత్సరం ఉంచి రేషన్ బియ్యంలో పోషకాలు కలుపుతున్నారు. ఇది తెలియక చాలా మంది ప్లాస్టిక్ బియ్యం అనుకొని రేషన్ బియ్యాన్ని వ్యాపారులకు అమ్ముకుంటున్నారు.

2వ పేజీలో...



## పది పరీక్షలో.. ప్రైవేట్ స్కూళ్లదే ఇష్టారాజ్యం..!

అధికారులకు దావతులు.. నగదు ఎర..?

గ్రేడ్స్ కోసం అడ్డదారులు..!

వాట్సప్‌ల్లో ప్రశ్నాపత్రాలను లీక్ చేస్తున్నారని సమాచారం..!

మిర్యాలగూడ, ప్రభాతవార్త : నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో 12 పరీక్ష కేంద్రాల్లో నిర్వహిస్తున్న టెన్త్‌క్లాస్ బోర్డు పరీక్షల్లో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు అంతా ఒక్కటై తమ స్కూలే ఉత్తమ గ్రేడ్ సాధించాలన్న కుట్రపూరిత విధానాలను అమలు చేస్తూ రెండు వర్గాలుగా విడిపోయి పదో తరగతి పరీక్షల తీరును లోప భూయిష్టంగా మార్చారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

2వ పేజీలో...

# క్షీణించిన భూగర్భ జలాలు

మొదటి పేజీ తరువాయి

కరువు ఛాయలు ఏర్పడుతున్నాయి. వ్యవసాయ భూములు నెర్రలు బాసాయి. బోరు బావుల్లో పూర్తి స్థాయిలో నీటిమట్టం అడుగంటింది. వ్యవసాయ బావులు నిర్మించుకున్నప్పటికి ఆశించిన స్థాయిలో పంట దిగుబడి సాధించలేకపోయారు. దీంతో రైతన్నలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రోజు రోజుకు భూగర్భ జలమట్టాలు తగ్గుతుండడంతో మునుముందు మరింత త్రాగునీటి సమస్య ఏర్పడే ప్రమాదం ఉంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 150పై చిలుకు మండలాల్లో కరువు ఛాయలు నెలకొన్నట్లు తెలుస్తోంది. త్రాగు నీటి సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం, అధికారులు, ప్రత్యేక దృష్టి సారించారు. మార్చిలో ఎప్పుడు ఇంత తీవ్రమైన త్రాగునీటి సమస్య ఏర్పడలేదని ప్రజలు అంటున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు రోజు రోజుకు భూగర్భజలాలు తగ్గుతున్నాయే తప్ప పెరగలేదు. గత ఏడాది ఫిబ్రవరితో పోలిస్తే ఈ ఏడాది సూర్యాపేట జిల్లాలో సుమారు 8 మీటర్ల వరకు నల్గొండ జిల్లాలో 10 మీటర్లు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 8 మీటర్ల మేర భూగర్భ జలాలు క్షీణించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. నెల వ్యవధిలోనే ఒక మీటర్ మేర భూగర్భ జలాలు క్షీణించి ఆందోళన పరిస్థితులను సృష్టిస్తున్నాయి. ఈ ఏడాది ఆగష్టు, సెప్టెంబర్ మాసాల్లో తక్కువ వర్షాపాతం నమోదు కావడంతో వేసవిలో తీవ్రమైన త్రాగునీటి సమస్య ఎదుర్కొంటున్నారు. కృష్ణ, శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాలకు ఎగువ నుంచి ఆశించిన స్థాయిలో వరదలు రాకపోవడమే కరువు సమస్యకు కారణమని అంటున్నారు. వేలాది రూపాయలు వెచ్చించి బోరుబావులు, వ్యవసాయ బావులను నిర్మించుకున్నప్పటికి భూగర్భ నీటిమట్టాలు తగ్గడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వరిపైర్లు ఎండిపోవడంతో లబోదిబోమంటున్నారు. నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఎకరానికి రూ.10వేలు నష్టపరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా గ్రామాల్లో సైతం మంచినీటి బోర్లలో నీటిమట్టం తగ్గింది. బావులు పూర్తిగా ఎండిపోయాయి. మిషన్ భగీరథ ద్వారా నీరు అంతంత మాత్రంగానే సరఫరా అవుతుంది. నీటిమట్టం తగ్గుతుండడంతో త్రాగునీటి ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు పూర్తి స్థాయిలో అందడం లేదు. నిర్వహణ లోపంతో ప్రజలకు త్రాగునీటి సమస్య తప్పడం లేదు. మిషన్ భగీరథ పైపులైన్లు లీక్ అవ్వడం, ట్యాంకులకు నీరు చేరకపోవడంతో నిరుపయోగంగా ఉంటున్నాయి. నీటి సమస్య తీవ్రంగా ఉన్న గ్రామాలు, పట్టణాల్లో ప్రైవేటు బోర్లను అద్దెకు తీసుకుని మంచినీటిని సరఫరా చేయాలని అధికారులు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా ఏ గ్రామాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందో గుర్తిస్తున్నారు. పైపులైన్లు దెబ్బతిన్నప్పటికి యుద్ధప్రాతిపదికపై మరమ్మత్తులు చేస్తున్నారు. వ్యవసాయ బోర్లు అయినా అద్దెకు తీసుకుని నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అద్దెకు తీసుకున్న ప్రైవేటు బోర్లకు రూ.8వేలు చెల్లించాలని నిర్ణయించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న గ్రామాలు, పట్టణాల్లో మాత్రమే వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకుంటున్నారు. కాగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో త్రాగునీటి ఎద్దడి నివారణకై ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసింది. సూర్యాపేట జిల్లాకు రూ.2.70 కోట్లు, యాదాద్రి భువనగిరి జిల్లాలకు రూ.1.82 కోట్లు, నల్గొండ జిల్లాకు రూ.4.5 కోట్లు మంజూరు చేశారు. ఉమ్మడి జిల్లాలో ప్రత్యేక అభివృద్ధి నిధులు (ఎస్డీఎఫ్) ప్రతి నియోజకవర్గానికి రూ.10కోట్లు మంజూరు చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 నియోజకవర్గాలకు ఈ నిధులు మంజూరు అయ్యాయి. ఒక్కొక్క నియోజకవర్గానికి కేటాయించిన రూ.10కోట్లలో రూ.కోటి త్రాగునీటికి వెచ్చించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ క్రమంలో అధికారులు నీటి ఎద్దడి నివారణపై ఫోకస్ పెట్టారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న గ్రామాల్లో పట్టణాల్లో ఈ నిధులు ఖర్చు చేయనున్నారు. ఇదిలా ఉండగా ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో జనం బెంబేలెత్తుతున్నారు. మరింత త్రాగునీటి సమస్య ఏర్పడుతుందనే ఉద్దేశ్యంతో ముందు జాగ్రత్తగా నీటి ఎద్దడి నివారణపై ప్రభుత్వం, అధికారులు చర్యలు చేపట్టారు.

# ఫోర్టిఫైడ్ బియ్యం... పోషకాల గని

మొదటి పేజీ తరువాయి

ప్రజలకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అన్ని రైస్‌మిల్లుల్లో బ్లెండింగ్ యూనిట్లు ఏర్పాటు చేయించింది. మాములు బియ్యానికి పోషకాలున్న ఫోర్టిఫైడ్ బియ్యాన్ని కలిపి లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు. ఈ బియ్యాన్ని ప్రతి రోజూ వాడితే మహిళల్లో రక్తహీనత తగ్గుతుందని ప్రభుత్వం పేర్కొంటుంది. చిట్యాల వ్యాప్తంగా 16342 వేల కార్డుదారులు ఉన్నాయి. వీటిలో 9 అన్నపూర్ణ కార్డులు, 1003 అంత్యోదయ కార్డులు, 15330 ఆహార భద్రత కార్డులకు ప్రతినెలా 322.865 మెట్రిక్ టన్నుల బియ్యం అందజేస్తున్నారు.

**సాధారణ బియ్యంతో పోషకాలు ఎంతెంత కలుపుతారు...**

- 28 నుంచి 42.5 మిల్లీ గ్రాముల వరకు ఐరన్ (ఫెర్రిక్ పైరోఫాస్పెట్) కలుపుతారు. లేదా దీనికి బదులు సోడియం ఐరన్ 14 నుంచి 25.25 మిల్లీగ్రాములు కలుపుతారు.
- 75 నుంచి 125 మి.గ్రా వరకు పోలిక్ యాసిడ్లు కలుపుతారు. దీంతోపాటు విటమిన్ బి 12 కోసం హైడ్రాక్సో కోబాలమెన్ కూడా 75 నుంచి 125 మి. గ్రాముల వరకు కలుపుతారు. దీనితో తోడు జింక్, విటమిన్, ఏ. థయమిన్, రైబోఫ్లావిన్, నియాసిన్, విటమిన్ బి 6 పోషకాలు కలుపుతారు.
- ఈ బియ్యాన్ని ఆహారంగా తీసుకోవడం ద్వారా మహిళల్లో రక్తహీనత సమస్య ఉండదు. చిన్న పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరగడానికి, నరాల పటిష్టతకు, రక్తవృద్ధి చెందడానికి, మెదడు సక్రమంగా పనిచేయడానికి ఉపయోగపడుతాయి. వీటినే పాఠశాల విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి, అంగన్వాడీలకు కూడా సరఫరా చేస్తున్నారు.
- వీటిని తలసేమియా వ్యాధిగ్రస్తులు మినహా ఎవరైనా తినవచ్చు. తలసేమియా వ్యాధిగ్రస్తుల్లో రక్తకణాలు కొడవలి ఆకారంలో ఉండటం వల్ల నరాల్లో చిక్కిపోయే ప్రమాదం ఉంటుంది. అందుకే ఈ బియ్యాన్ని వారికి అందించొద్దు.

**నీటిపై తేలుతున్నాయని పారేయొద్దు**

సాధారణ బియ్యం తినడంతో శరీరానికి అంతగా పోషకాలు అందవు. అందుకే ప్రభుత్వం సాధారణ బియ్యంలో పోషక విలువలు పెంచేందుకు కృత్రిమ విటమిన్లు కలిపి బియ్యాన్ని బలవర్థకం చేయడాన్ని పోర్టిఫైడ్‌గా భావిస్తారు. బియ్యాన్ని పిండిగా మార్చి ఐరన్, పోలిక్ యాసిడ్, బి12వంటి విటమిన్లు కలిపి, ఆపిండిని బియ్యం రూపంలో కెర్నెల్‌గా మార్చుతారు. 99 కిలోలకు బియ్యానికి ఒక కిలో ఫోర్టిఫైడ్ బియ్యం కెర్నెల్ కలుపుతున్నారు. ఈ ప్రక్రియ అంతా రైస్ మిల్లుల్లోనే పూర్తవుతుంది. బియ్యం వండే ముందు కడిగేటప్పుడు నీటి మీద కొన్ని గింజలు తేలుతాయి. వాటిని ప్లాస్టిక్ బియ్యంగా భావించి బయట పడేస్తున్నారు. కానీ అలా తేలేవే పోషకాల బియ్యం. ఇలా తేలినప్పుడు పక్కకు తీసి మిగిలిన బియ్యం కడగాలి. తర్వాత పక్కన తీసిని వాటిని కలుపుకొని వండుకోవాలి. వీటి ప్రాధాన్యం తెలియక చాలా మంది లబ్ధిదారులు కిలోకు రూ. 15 నుంచి రూ. 20 చొప్పున వ్యాపారులకు అమ్మేస్తున్నారు. మరికొందరు టిఫిన్ సెంటర్ల వారికి విక్రయిస్తున్నారు. రేషన్ పంపిణీ చేసే సమయంలో ప్రతి నెల 1 నుంచి 15వ తేదీల్లో ఈ దందా జోరుగా కొనసాగుతోంది. ఇప్పటికైనా లబ్ధిదారులు ఈ బియ్యాన్ని అమ్మి నష్టపోవద్దని అధికారులు చెబుతున్నారు.

# పది పరీక్షల్లో..ప్రైవేట్ స్కూళ్లదే ఇష్టారాజ్యం..!

మొదటి పేజీ తరువాయి

పట్టణంలో 12 పరీక్ష కేంద్రాలుండగా 2692మంది విద్యార్థులు టెన్త్ పరీక్ష రాస్తున్నారు. ఈ పరీక్షలను పకడ్బందీగా పూర్తి చేసేందుకు సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారులు మొత్తం 24మందిని విద్యాశాఖ ఏర్పాటు చేసింది. అధికారులను పరీక్షలకు ముందే ప్రసన్నం చేసుకొని దావత్‌లను ఇచ్చినట్లు తెలుస్తోంది. లెక్కల పరీక్ష అనంతరం దావత్‌లను ఇచ్చినట్లు సమాచారం. జవాబు పత్రం లీకేజీ..నకలు చిట్టీలు, చూసి రాతలకు సహకారం ఒప్పందం మేరకు దావత్‌లతో పాటు పరీక్షను తనిఖీ చేసే అధికారుల బృందానికి ఒక్కో పరీక్షకు ఐదు నుంచి పదివేల రూపాయలు ముట్ట చెబుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. టెన్త్ విద్యార్థులకు నిబంధనల ప్రకారం స్కూల్ ఫీజు రూ.35వేలు ఫీజు కాగా రూ.70వేల నుండి లక్ష వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పరీక్ష ఫీజు రూ.125లు ఉండగా రూ.2500లు వసూలు చేశారు. ఏడాదంతా లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ చివరికి టెన్త్ ఫైనల్ పరీక్షల్లో తమ విద్యార్థులకు మెరుగైన గ్రేడ్స్ కోసం అడ్డదారులు తొక్కడం తల్లిదండ్రులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సాధారణ తరగతులతో పాటు ప్రత్యేక క్లాసుల పేరిట విద్యార్థులను గంటల తరబడి చదివిస్తూ తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తున్న ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు..టెన్త్ పరీక్షలే ప్రతిభకు తార్కాణం కాగా చివరికి నకలు చిట్టీలతో విద్యార్థులను ఉత్తీర్ణత సాధించేకునే దుస్థితికి విద్యా విధానాన్ని తీసకొచ్చారని పలువురు ఆరోపిస్తున్నారు. సాధారణ విద్యలో మార్కులే కొలమానం కానప్పటికీ..పోటీ పరీక్షల్లో నెగ్గేందుకు ఎంతో ప్రతిభ అవసరం..అలాంటి పరీక్షలకు టెన్త్ పరీక్ష కొంత మేరకు తొలిమెట్టు కావాల్సి ఉండగా..విద్యాశాఖ అధికారులు..ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు కుమ్మక్కై..ప్రైవేట్ విద్యా వ్యాపారాన్ని చేస్తున్నారు. ఇప్పటికైనా పరీక్షల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

# భువనగిరి పార్లమెంట్‌లో ఎగిరేది కాంగ్రెస్ జెండా



**ఆలేరు ప్రభాతవార్త:** రాబోయే భువనగిరి పార్లమెంట్ ఎన్నికలు ఎగిరేది కాంగ్రెస్ జెండా అని ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ సుజాత పాల్, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే ఎంపీ ఎన్నికల్లో పార్టీ ఎవరికి టికెట్ కేటాయించిన వారిని భారి మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. అలాగే ఇటీవల సుప్రీం కోర్టు బీజేపీ యొక్క ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమని భావించి, నిషేధించిందని, ఈ పథకం కింద స్వీకరించిన విరాళాలను బహిర్గతం చేయాలని రాజకీయ పార్టీలను కోర్టు ఆదేశించిందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ ఆర్థిక అవకతవకలను నల్లధనం మూలాన్ని దాచి పెట్టేందుకు ఎస్‌బిఐని ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సంజీవ రెడ్డి, మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, టీపీసీసీ ఉపాధ్యక్షులు సంధ్య రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, మహిళా జిల్లా అధ్యక్షులు నీలం పద్మ, జెట్టా సిద్ధులు, పాము అనిత, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బీరన్న కొలుపు కార్యక్రమంలో పాల్గొన్న దుద్దిల్ల శ్రీనుబాబు

**- ఒగ్గు కథను వీక్షించిన దుద్దిల్ల శ్రీను బాబు**

**కాటారం, మార్చి 27, ప్రభాతవార్త**

అందరికి సకల శుభాలు కలిగి, బీరన్న స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి కలిగి ఉండాలని శ్రీపాద ట్రస్టు చైర్మన్, రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీనుబాబు అన్నారు. యాదవ కులస్థుల ఆరాధ్య దైవమైన బీరన్న స్వామిని కాటారం మండల కేంద్రంలోని గారేపల్లిలో గల బీరన్న కొలుపు కార్యక్రమంలో శ్రీను బాబు యాదవ కులస్తులతో కలిసి పాల్గొన్నారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండి, పాడి పంటలు పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో క్షేమంగా ఉండాలి అని బీరన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు



దుద్దిల్ల శ్రీను బాబు వెల్లడించారు. అనంతరం ఒగ్గు కథ ను స్థానిక ప్రజలతో మమేకమై ఒగ్గు కథ ను శ్రీను బాబు వీక్షించారు. కార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరితో పాటు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, యాదవ కులస్థులు పాల్గొన్నారు.

# వీగిపోయిన తాడిచర్ల సొసైటి చైర్మన్ అవిశ్వాసం

**ఉత్కంఠకు తెర.. న్యాయం గెలిచింది : చెప్యాల రామారావు**

**మల్హర్ రావు, మార్చి 27, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవి పై కొనసాగుతున్న ఉత్కంఠకు బుధవారం తెరపడింది. గత నెలలో చైర్మన్ చెప్యాల రామారావుపై పాలకవర్గ సభ్యులు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా నిన్న బలపరీక్ష నిరూపణకు సమయం కేటాయిస్తూ జిల్లా సహకార అధికారి శైలజ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ అనివార్య కారణాలవల్ల బుధవారం ఉదయం 11 గంటలకు సంఘం కార్యాలయానికి చేరుకున్న జిల్లా సహకార అధికారి ఉత్తర్వుల్లో పేర్కొన్న సమయం గడిచే వరకు కార్యాలయంలో ఎదురు చూశారు. కానీ అప్పటికి సభ్యులు ఎవరు సమావేశానికి హాజరు కాకపోవడంతో అవిశ్వాసం వీగిపోయినట్లుగా ప్రకటించారు. దీంతో గత చైర్మన్ చెప్యాల రామారావు పూర్తి పదవీకాలంలో కొనసాగనున్నారు,

# రాష్ట్రంలో ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకాన్ని వర్తింపజేయాలి




శంకర్, చౌహన్, ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ రాపర్తి ప్రదీప్‌గౌడ్, కొర్ర శోభన్ నాయక్, కొర్ర సురేందర్ నాయక్ తదితరులున్నారు.

**సంస్థాన్‌నారాయణపురం, మార్చి 27 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం రాష్ట్రంలో అమలు జరిగితే వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు మేలు జరిగేదని బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని కడీలబావితండాలో ఎండి పోయిన పొలాలకు ట్యాంకర్లతో నీళ్ల సరఫరా చేస్తున్న రైతుల పొలాలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ సర్కార్ రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలను తెలంగాణాలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అమలు చేయ లేదన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొర్ర

## క్రీడా విజేతలకు బహుమతి ప్రధానోత్సవం

**చౌటుప్పల్, మార్చి 27 ప్రభాతవార్త**



స్నేహపూర్వక వాతావరణంలో క్రీడా పోటీలను నిర్వహించుకోవడం అభినందనీయమని ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. ఖైతాపురం, ఎల్లగిరి, తూఫ్రాన్‌పేట ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్‌లను బుధవారం నిర్వ హించారు. ఫైనల్ మ్యాచ్‌లో లక్కీ వారియర్స్, ఇబ్రహీం రాయల్ చాంపి యన్స్ తలపడగా లక్కీ వారియర్స్ విజేతలగా నిల్చింది. ఈ సందర్భంగా ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి మొదటి బహుమతి కింద రూ.60 వేల నగదు, రిక్కల భాస్కర్‌రెడ్డి ద్వితీయ బహుమతిగా రూ.30 వేలు, సంగం హోటల్స్ మేనేజర్ చంద్రశేఖర్‌రెడ్డి లు పాల్గొని విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా పోటీలు మానసిక ఉల్లాసానికి ఎంత గానో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లగిరి మాజీ సర్పంచ రిక్కల ఇందిరా సత్తిరెడ్డి, కందగట్ల పద్మారెడ్డి, రిక్కల బాల క్రిష్టారెడ్డి, జంగారెడ్డి, నిర్వాహకులు ఎండి.ఇబ్రహీం, కందగట్ల జంగారెడ్డి, రిక్కల మహేందర్ రెడ్డి, మన్నె ప్రవీన్‌రెడ్డి, వెల్మ రామలింగేశ్వర్‌రెడ్డి, బక్కతట్ల యాదగిరి, బక్కతట్ల శ్రీశైలం, బాలగోని లింగస్వామి, శివశంకర్, నర్సింహ తదితరులున్నారు.

## నందికొండ మున్సిపల్ చైర్మన్‌గా తిరుమలకొండ అన్నపూర్ణ

వైస్ చైర్మన్‌గా ఆదాసు నాగరాణి






**నాగార్జునసాగర్, మార్చి 27, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపల్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన తిరుమల కొండ అన్నపూర్ణ, వైస్ చైర్మన్‌గా ఆదాసు నాగరాణి విక్రమ్ బాధ్యతలను బుధవారం చేపట్టారు. నందికొండ మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా చైర్మన్ వైస్ చైర్మన్ బాధ్యతలను చేపట్టిన సందర్భంగా కౌన్సిలర్లు తిరుమలకొండ మోహన్‌రావు, ఈర్ల రామకృష్ణ, మంగ్తా నాయక్, శిరీష మోహన్‌నాయక్, రమేష్ జి, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ అన్నపూర్ణ మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా నా వంతు కృషి చేస్తానని ఆమె అన్నారు. పట్టణ ప్రజలకు ఉన్న సమస్యలు మా దృష్టికి తీసుకోస్తే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, రంగారెడ్డి, పగడాల నాగరాజు, బత్తుల వెంకటేశ్వర్లు, ఈర్ల రాంబాబు, ఓబిసి అధ్యక్షులు జంగన్న, సురేష్, సుమన్, శంకర్, బాలాజీ, రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధరావత్ రాజు నాయక్

**బీబీనగర్, మార్చి 26 ప్రభాతవార్త**




బిజెపి జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శిగా బీబీనగర్ మండలానికి చెందిన ధరావత్ రాజు నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, మండల అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు అజ్మీరా కిషన్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి బూక్యా శ్రీను నాయక్, బూక్యా నరేష్ నాయక్‌ల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా, మండల, రాష్ట్ర నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గిరిజన మోర్చాను మరింత బలోపేతం చేస్తూ బిజెపి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందేలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**గుర్రంపోడ్, మార్చి 27, ప్రభాతవార్త:**

గుర్రంపోడ్ మండల కేంద్రంలో ధర్మ సమాజ్‌పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి సైదయ్య పాల్గొని బిసి ఎస్సీ ఎస్టీ ప్రజలందరూ కూడా అధికారంలోకి రావాలని ధర్మసమాజ్ పార్టీ మరి రాబోయే రోజులలో పీడిత ప్రజలైనటువంటి ప్రజలందరి పక్షాన మాట్లాడబోతుంది మరి దీనికి ప్రతి ఒక్కరూ కూడా ధర్మ సమాజ్ పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మహేష్ మహారాజ్ కో కన్వీనర్ బిక్ష మహారాజ్ శివ నరేష్ నవీన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్‌కు అంతరాయం

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 27:**

యాచారం సబ్‌స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనున్నట్లు హాలియా విద్యుత్ ఏఈ బాలునాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాచారం సబ్‌స్టేషన్ నుండి వచ్చే 11 కెవీ అన్నారం ఫీడర్ లైన్‌కు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించుటకు ఎల్‌సీ తీసుకోనున్నట్లు దీనివల్ల అన్నారం, వెంకటాద్రిపాలెం, ముక్కమాల, కొసలమర్రి గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. గృహ, వాణిజ్య, పరిశ్రమలు, రైతు వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## పాశం గోపాల్‌రెడ్డిని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**గుర్రంపోడ్, మార్చి 27, ప్రభాతవార్త:**



గుర్రంపోడ్ మండల కేంద్రంలోని పాశంవారిగూడెంకి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డికి ఇటీవల కాలంలో కాలుకు ప్యాక్చర్ కావడం వల్ల హైద్రాబాద్‌లోని తన నివాసంలో రెస్ట్ తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ మరియు మునుకుంట్ల రాజశేఖర్‌రెడ్డి వెళ్ళి పాశం గోపాల్‌రెడ్డి పరామర్శించడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**కేతేపల్లి, మార్చి 27, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలం చెర్కుపల్లి గ్రామానికి చెందిన వల్లపు సురేష్ వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఎరబోలు రంగారెడ్డికి ఘనంగా నివాళులు

**గరిడేపల్లి,మార్చి 27 ప్రభాతవార్త**

మండలంలోని మంగాపురం గ్రామంలో ఇటీవల గుండెపోటుతో చని పోయిన ఎరబోలు రంగారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి బుధవారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు చిన్న వయస్సులోనే ఎరబోలు రంగారెడ్డి మృతి చెందడం బాధాకరమన్నారు. రంగారెడ్డి తండ్రి లచ్చిరెడ్డి ఈప్రాంత కమ్యూనిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విషయా న్ని ఆయన గుర్తుచేశారు. కీతవారిగూడెం పాత గ్రామపంచాయతీ పరిధితో పాటు రాయినిగూడెం, చిలుకూరు మండలం బేతవోలు, హుజూర్‌నగర్ మండలం గోపాలపురం లాంటి గ్రామాల్లో సిపిఎం పార్టీ దళాలను ఏర్పాటు చేసి అనేక పోరాటాలు చేశారని తెలిపారు. లచ్చిరెడ్డి కుమారుడైన రంగారెడ్డి కొంత కాలంగా పార్టీకి దూరంగా ఉన్నప్పటికి తండ్రి బాటలోనే ఆయన కొన సాగారని, తనతో పాటు కుటుంబం కూడా కమ్యునిజం వైపుకు పయ నిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్, మాజీ సర్పంచ రాచమల్ల రామస్వామి, దోసపాటి బిక్షం, ఎరబోలు వెంక టరెడ్డి, గండె శేఖర్, సామల రాంరెడ్డి, బాలకృష్ణ, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

*నడిగూడెం, మార్చి27, ప్రభాతవార్త :*

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం బాలిక సాధికారతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కోదాడకు చెందిన సీనియర్ న్యాయవాది మంత్రి ప్రగడ రాజారాం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. నేటి సమయంలో న్యాయ వ్యవస్థ పాత్ర కీలకమైందన్నారు. న్యాయవ్యవస్థలో చోటుచేసుకున్న అంశాలను తెలుసుకోవాల్సిన అవశ్యకత ఉందన్నారు. బాలికలు, మహిళల రక్షణకు ఎన్నో చట్టాలు ఉన్నాయని, సదరు చట్టాలను వివరించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సవివరంగా సమాధానాలు ఇచ్చారు. బాలికలు, న్యాయ శాస్త్రాన్ని అభ్యసించి మంచి న్యాయవాదులుగా ఎదగాలని, ధనార్జనే ధ్యేయం కాకుండా ప్రజలకు సేవ చేయాలన్నారు. న్యాయవ్యవస్థకు సమాజంలో ఉన్నత స్థానం ఉందని, ఇండియన్ ప్లీనర్ కోడ్‌లో ఉన్న పలు సెక్షన్‌ల గురించి వివరించారు. ఎంఎస్ విద్యాసంస్థల సీఈవో ఎస్ఎస్‌రావు మాట్లాడుతూ ... విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదువుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యాసంస్థకు



తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీ.హెచ్.ధనవిజయలక్ష్మి, లెక్చరర్‌లు రవికృష్ణ, వెంకటేశ్వర్లు, రేణుక, రజిని, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుడు గుంటి పిచ్చయ్యకు ఘనసన్మానం

*మునగాల, ప్రభాతవార్త :*

ప్రపంచ రంగస్థల కళాకారుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని చౌటపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ విద్యుత్ ఉద్యోగి ప్రముఖ రంగ స్థల కళాకారుడు గుంటి పిచ్చయ్యను గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమ కారుడు డా.వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముందుగా పూలమాల వేసి శాలువాతో సత్కరింఇ మెమోంటోను బహూకరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ .. వివిధ వేషధారణలతో జాతిని జాగృతం చేస్తున్న కళాకారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి అంతరించుపోతున్న రంగ స్థలం కళాకారులకు ఒక ప్రత్యేక గుర్తింపును ఇచ్చే విధంగా ప్రోత్సహించి వారికి ఒక ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మ సైదులు, బుద్ధి సురేష్, కారంగుల ఉపేందర్, బారి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

*కోదాడ రూరల్, ప్రభాతవార్త :*



విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోదాడ పట్టణ ఏఎస్సై కేపిచారి అన్నారు. బుధవారం కోదాడలోని త్రివేణి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. అపరిచితమైన వ్యక్తులతో ఆర్థిక లావాదేవీలు నిర్వహించవద్దన్నారు. ఉద్యోగాలు కల్పిస్తామని మనీ ట్రాన్స్‌ఫర్ చేయాలని గుర్తింపు లేని వ్యక్తులు సంస్థలు పెట్టే మేసేజులకు స్పందించవద్దన్నారు. అవసరం కానీ లింకులను ఓపెన్ చేసి మోసాలకు గురికావద్దని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసకలు కాకుండా ఉన్నత లక్ష్యాలకు ఎదగాలన్నారు. సైబర్ నేరాలకు గురైన వారు వెంటనే పోలీసులకు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్‌గౌడ్ పాల్గొన్నారు.

## లైబ్రరీ కార్యదర్శిగా ఎన్నికైన మందా వెంకటేశ్వర్లు

*కోదాడ రూరల్, ప్రభాతవార్త :*

కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలలో గ్రంథాలయ కార్యదర్శిగా పోటీ చేసిన మందా వెంకటేశ్వర్లు ఎన్నికైనట్లు ప్రధాన ఎన్నికల అధికారి వేజెల్ల రంగారావు, ఉప ఎన్నికల అధికారి షేక్ జానీపాషా, సహాయ ఎన్నికల అధికారి మల్లికార్జున్‌లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రంథాలయ కార్యదర్శిగా పోటీ చేస్తున్న షేక్ కరీముల్ల పోటీ నుంచి తప్పుకున్నట్లు డిక్లరేషన్ ఇవ్వడం మందా వెంకటేశ్వర్లు ఎన్నికైనట్లు వారు తెలిపారు. గతంలో ప్రకటించిన విధంగా గ్రంథాలయ కార్యదర్శి పదవికి గురువారం ఎన్నిక నిర్వహించడం లేదని వారు తెలిపారు.

## సీనియర్ సిటిజన్ నూతన కమిటీ ఎన్నిక

*మునగాల, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని తాడ్వాయిలో సీనియర్ సిటిజన్ నూతన కమిటీ ఎన్నిక బుధవారం ఏకగ్రీవంగా నిర్వహించారు. అధ్యక్షుడిగా కొమ్ము భిక్షమయ్య, ఉపాధ్యక్షులుగా ఎలమందుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి లోడంగి వెంకయ్య, సహాయ కార్యదర్శిగా జిల్లా పల్లి కోటయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరి కోడి వీరస్వామి, కోశాధికారిగా వారణాసి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా తోట వెంకటేశ్వర్లు, ఎలగందుల వెంకటయ్య, ఎలగందుల జయలక్ష్మి, నాగార్జున బ్రహ్మాచారి, కొమ్ము వీరాస్వామి, కొమ్ము గురు లింగయ్య, బెల్లి గురవయ్య, లోడంగి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్

*మునగాల, ప్రభాతవార్త :*



మునగాల మండల కేంద్రంలో ఎస్సై అంజిరెడ్డి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాహణదారులకు జరిమానాలు విధించారు. వాహనాలు నడిపే వ్యక్తులు మద్యం సేవించి నిబంధన అతిక్రమిస్తూ వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై అంజిరెడ్డి తెలిపారు. ఎస్సై వెంట ఏఎస్సై నాగేశ్వరరావు, కానిస్టేబుల్ శివ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ



## 14వ విడత సామాజిక తనిఖీ

*నడిగూడెం, మార్చి27, ప్రభాతవార్త :*



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 14వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఏప్రిల్ 1, 2022 నుంచి 31 మార్చి 2023 వరకు జరిగిన పనులకు సంబంధించి తనిఖీ నిర్వహించారు. 316 పనులకు గాను రూ.3.90 కోట్లు చెల్లింపులు చేసినట్లు తెలిపారు. ఇందులో కూలీలకు రూ.3.82 కోట్లు చెల్లించగా రూ.8.89లక్షల మెటీరియల్ చెల్లింపులు జరిగినట్లు తెలిపారు. గ్రామాల వారీగా ఫీల్డ్ అసిస్టెంట్‌లు, సామాజిక తనిఖీలలో పాల్గొని చేపట్టిన పనుల వివరాలను ఖర్చు చేసిన పైకాన్ని తెలియజేశారు. అధికారులు పనులకు సంబంధించి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌డీవో మదుసూదన్‌రాజు, ఎడిషనల్ డిఆర్‌డీవో శిరీష, లక్కిరాంనాయక్, విజిలెన్స్ ఆఫీసర్ ఆషాలత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఉపాధి సిబ్బంది శ్రీనివాసరావు, నగేష్, శ్రీనివాస్, విజయ్, కృష్ణ, రాకేష్, సతీష్, సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*నడిగూడెం, మార్చి27, ప్రభాతవార్త :*



మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన గుంజ అచ్చయ్య మృతిచెందగా దాత ముందుకు వచ్చి బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. జీఎన్‌సీ విక్టరీ ఫౌండేషన్ చైర్మన్ గుండు వెంకట్‌గౌడ్ మృతుని కుటుంబసభ్యులకు రూ.3వేలు ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అచ్చయ్య మృతి పట్ల సంతాపం ప్రకటించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నందిగామ రామారావు, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, మహిమరావు, సీతారాములు, నర్సింహారావు, కృష్ణమూర్తి, గోవింద్, ఐతరాజు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి

### -ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు

*మరిపెడ,మార్చి27,ప్రభాతవార్త*

సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలోని ఎస్.సి, బి.సి సంక్షేమ హాస్టళ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో అన్నిరకాల నిత్యవసర సరకుల ధరలు పెరుగుతున్నా విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలు మాత్రం పెంచడం లేదని దుయ్యబట్టారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడంలేదన్నారు. మరిపెడ మండల హాస్టళ్ల పట్ల జిల్లా అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ తనిఖీలు నిర్వహించడం లేదన్నారు. చాలా మంది వార్డెన్‌లు సమయపాలన పాటించకపోవడంతో విద్యార్థులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తక్షణమే సంక్షేమ హాస్టల్లో తనిఖీలు నిర్వహించి సమయపాలన పాటించని వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, వినయ్, పూజ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ ప్రవేశ పరీక్షలో 600 ర్యాంకు సాధించి

-ఉచిత సీటు దక్కించుకొని

-మొదటి శ్రేణిలో ఉత్తీర్ణురాలైన చాట్లపల్లి అమూల్య

-అందరి అభినందనలు పొందిన పేదింటి సరస్వతీ పుత్రురాలు

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండల కేంద్రంకు చెందిన చాట్లపల్లి అమూల్య ఎంబిబిఎస్‌లో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణురాలై అందరి ప్రశంసలు పొందింది. ఈ సందర్భంగా పలువురు ఆమెను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ప్రముఖ ఫోటోగ్రాఫర్ చాట్లపల్లి సిద్ధు సునీతల కుమార్తె అయిన చాట్లపల్లి అమూల్య రాజాపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9,10వ తరగతిలో చదివి అనంతరం బోడుప్పల్‌లోని ఎస్సార్ కళాశాలలో ఇంటర్ విద్యాభ్యాసం చేశారు. ఎంబిబిఎస్ ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 600 అత్యుత్తమ ర్యాంకు సాధించి ఏకంగా ఉచిత సీటును ఎంబిబిఎస్‌లో దక్కించుకున్నారు. ఆదిలాబాద్‌లోని రిమ్స్ కాలేజీలో ఉచిత ఎంబిబిఎస్ సీటును పొంది కళాశాల స్థాయిలో ఆమె ఎంబీబీఎస్‌లో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణురాలై అటు కళాశాలకు, ఇటు తల్లిదండ్రులకు, సొంత గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. పేదింటికి చెందిన చాట్లపల్లి అమూల్య ఎంబిబిఎస్‌లో ఉత్తీర్ణురాలై సరస్వతీ పుత్రురాలు అనిపించుకుంది. లక్ష్మీ కటాక్షం లేకున్నా సరస్వతీ కటాక్షం పొంద వచ్చునని అమూల్య నిరూపించింది. అమూల్యను పలువురు అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అమూల్య మాట్లా డుతూ.. పిజీ చదువు పూర్తి చేసి పేదలకు సేవనందించే లక్ష్యంగా ముందుకు వెళ్తానని, తల్లిదండ్రులకు ప్రత్యేక గుర్తింపు తెస్తానని ఆమె చెప్పింది.

# చిన్నారులకు సాంప్రదాయ రీతిలో హోలీ వేడుకలు

-ఈతరం వారికి పాత పద్ధతిలో పండుగలు జరిపించి చూపడం ప్రశంసనీయం





**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండల కేంద్రంకు చెందిన బుదుమ సత్యనారాయణ పద్మ దంపతుల నివాస గృహంలో వారి మనుమడు అగస్త్యరాం మనమరాలు అద్విలకు ఈ వేడుక జరిపారు. బుదుమ నవీన్ దివ్యల కూతురు అద్విక, బుదుమ నిశాంత్ మానసల కొడుకు అగస్త్య రామ్‌లకు ఈ సంబరాలు జరిపారు. బాబాయ్ బుదుమ యశ్వంత్‌తో పాటు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమం ఉత్సాహంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా అలంకరించిన ప్రదేశంలో చిన్నారులకు బతిన పేర్లను మెడలో వేసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ రంగుల పూశారు. చిన్నారులు సైతం ఎంతో ఆనందంగా పాల్గొన్నారు. ఈ తంతును నేరుగా చూసిన సోషల్ మీడియాలో చూసిన వారందరూ ప్రత్యేకంగా అభినందిస్తూ సాంప్రదాయంగా చిన్నారులకు హోలీ పండుగ చేయడం అభినందనీయమని, ప్రస్తుత తరం వారికి పాత పద్ధతి సాంప్రదాయాలు చూపిస్తూ తెలియజేయడం సంతోషకరమైన విషయం అన్నారు. కాగా బుదుమ సత్యనారాయణ పద్మ కుటుంబ సభ్యులు గతంలో ప్రపంచ క్రికెట్ కప్ సమయంలో ప్రత్యేక అలంకరణ, అయోధ్య శ్రీరామ నిద్ర ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా అయోధ్య నమ్ము నాతో ఊరేగింపు, శ్రీరాముని వేషధారణ, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధీ వేషధారణ ఇలా అనేక విషయాలను గుర్తు చేస్తూ చిన్నారులను ప్రత్యేకంగా అలంకరించి ఆదర్శిలయ్యారు.

# 50వేలకే అనుమతి - ఎస్ఐ సైదులు

గరిడేపల్లి, మార్చి 27 (ప్రభాతవార్త



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని గరిడేపల్లి ఎస్ఐ ఈట సైదులు కోరారు. బుధవారం ఆయన గరిడేపల్లిలో విలేకరులతో మాట్లాడుతు ఎన్నికల నిబంధనల మేరకు ప్రతి ఒక్కరు 50వేల కంటె ఎక్కువ నగదును ఎలాంటి ఆధారాలు లేకుండ తీసుకెళ్లవద్దని కోరారు. ఎలాంటి ఆధారాలు లేకుండ ఎక్కువ మొత్తంలో నగదు పట్టుబడితే సీజ్ చేసి జిల్లా ట్రెజరరీకి జమ చేస్తామని తెలిపారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమించకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. అత్యవసరంగా తీసుకెళ్లే డబ్బులకు సంబంధిత ఆధారాలను, అంటె నగదు డ్రా చేసిన బ్యాంక్ పాస్‌పుస్తకం, ఏటిఎం బిల్లు, ధాన్యం విక్రయించిన నగదు అయితే సంబంధిత బిల్లులు, భూ విక్రయాలకు సంబంధించిన నగదు అయితే సంబంధిత డాక్యుమెంట్లు, వ్యాపారానికి సంబంధించిన నగదుకు సంబంధించిన లావాదేవిల వివరాలను అధికారులకు అందించాలని కోరారు.ఆధారాలు లేక సీజ్ అయిన నగదును పొందాలంటే విషయంపై ఆధారాలతో అప్పీలు చేసుకునేందుకు జిల్లా కలెక్టరేట్‌లో గ్రీవెన్సీ కమిటీ కార్యాలయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

చింతలపాలెం మార్చి 27 (ప్రభాతవార్త




ప్రస్తుతం రోజు రోజుకు పెరిగిపోతున్న ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపట్ల ప్రతి ఒక గ్రు అవగాహన కలిగి ఉండి బంధువులకు, స్నేహితులకు వివరించాలని చింతలపాలెం ఎస్ఐ సైదిరెడ్డి అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత, రక్షణ, సైబర్ క్రైం, ఆన్‌లైన్ మోసాలు అంశాలపై బుధవారం మండలకేంద్రంలోఅంబేద్కర్ చౌరస్తా వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు, విద్యార్థినిల రక్షణ కోసమే షీ టీంలు ఉన్నాయని, మహిళల భద్రత, రక్షణకు 100 డయల్, సోషల్ మీడియా, ఓటిపి, ఫ్రాడ్స్, సైబర్‌నేరాలు, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి వివరించారు. సెల్‌ఫోన్ వలన కలిగే అనర్ధాలపై, విద్యార్ధులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు సూచించారు. ఈ కార్య క్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలుపాల్గొన్నారు.

# -సెక్టోరియల్ అధికారి పెసరు లింగారెడ్డి

రాజాపేట (ప్రభాతవార్త):

భవిత కేంద్రాలలో లభించే ఫిజియోథెరపీ సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా సహిత విద్య సెక్టోరియల్ అధికారి పెసరు లింగారెడ్డి అన్నారు. ఆయన బుధవారం తుర్కపల్లి, రాజాపేట, యాదగిరిగుట్ట భవిత కేంద్రాలలో జరుగుతున్న ఫిజియోథెరపీ క్యాంపులను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో ఆడుతూ, పాడుతూ, బాల గేయాలు పాడించి, పిల్లలను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు పద్మా దేవి, రాణి, సంధ్యారాణి, ఫిజియోథెరపీ డాక్టర్లు ప్రవీణ్‌కుమార్, శ్రవంతి, గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరి గాయాలు

పెద్దపూర, మార్చి 27 (ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరి గాయాలు అయిన సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. ప్రమాద స్థలంలో ఉన్న వ్యక్తుల సమాచారం ప్రకారం తిరుమలగిరి సాగర్ మండలం బోయగూడెం గ్రామానికి చెందిన గోపి, మదులు బోయగూడెం నుంచి కొండమల్లేపల్లి వైపు మోటార్ సైకిల్‌పై వెళ్లుతుండగా పెద్దపూర శివారులో గల కాటన్ మిల్లు వద్దకు వెళ్లే సరికి అదే సమయంలో హైదరాబాద్ వైపు నుండి వస్తున్న కారు డ్రైవర్ అవుతూ కోటిరెడ్డి అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి గోపి, మదులు వెళ్లుతున్న మోటార్ సైకిల్‌ను ఢీకొట్టాడు. దీంతో ఇద్దరికి గాయాలు కాగా వారిని నాగార్జునసాగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గోపి చికిత్స పొందుతూ మరణించాడు. మదును మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించడం జరిగింది.

# గుండెగోని మైసయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

-నాగం వర్షిత్ రెడ్డి

నల్లగొండ అర్బన్, మార్చి 27, (ప్రభాతవార్త):-



గుండె గోని మైసయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి తెలిపారు. బుధవారం గుండెగని మైసయ్య 25వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ప్రకాశం బజార్‌లోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ మైసయ్య తాను నమ్మిన సిద్ధాంతం కోసం అనుక్షణం పనిచేశారని తెలిపారు. నేటి యువత మైసయ్య ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు గుండెగోని భరత్, శ్రీను, నాగరయ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గార్లపాటి జితేంద్ర కుమార్, కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, నూకల వెంకట నారాయణ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు గరిడేపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

గరిడేపల్లి, మార్చి 27 (ప్రభాతవార్త

మండల కేంద్రమైన గరిడేపల్లిలోని ఎంపిడివో కార్యాలయంలో గురువారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో వనజ బుధవారం విలేకరులకు తెలిపారు. ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగే సమావేశంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధికి సంబంధించిన వివరాలు, వివిధ సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. సమావేశానికి సంబంధిత అన్ని శాఖల అధికారులు, ఎంపిటిసిలు సకాలంలో హాజరు కావాలని ఆమె కోరారు.

# గరిడేపల్లి యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జీగా కృష్ణప్రసాద్

గరిడేపల్లి, మార్చి 27 (ప్రభాతవార్త



గరిడేపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జీగా బచ్చలకూరి కృష్ణప్రసాద్‌ను నియమించారు. దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని బుధవారం హుజుర్‌నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్‌గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈసందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో మండల యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జీగా నియమించవడినట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన మండలంలోని కాంగ్రెస్‌పార్టీ నాయకులకు, యూత్ కాంగ్రెస్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య



**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:** పురుగుల మందు సేవించి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన బుధవారం మండలంలో వెలుగు చూసింది. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి ... మండలంలోని పారుపల్లి గ్రామంలో పట్టూరి శేఖర్ కుమారుడు అయిన పట్టూరి శివ(26) గత కొన్ని రోజులుగా ఎలాంటి పని లేకుండా ఇంటి వద్దనే ఉంటూ జీవితంపై విరక్తి చెంది, గుర్తు తెలియని పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో మేడపై పడి ఉండగా కుటుంబ సభ్యులు చూసి హాస్పిటల్‌గా తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోయాడు అని తల్లి పట్టూరి కోటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా దర్యాప్తు అధికారి ఎండీ.యాకూబ్‌ఖాన్, హెడ్ కానిస్టేబుల్ తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ రామలింగేశ్వరస్వామి అగ్నిగుండాలు

**చండూరు రూరల్ 27,మార్చి,ప్రభాతవార్త:**

చండూరు మండలంలోని తుమ్మలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ రామలింగేశ్వర స్వామివారి జాత బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ రామలింగేశ్వరస్వామి అగ్నిగుండాలు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు గ్రామంలోని ఆలయ పరిసరాలలో రామలింగేశ్వర స్వామి విహరించారు. ఈ అగ్నిగుండాలు కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని భుజాలపై ఎత్తుకుని నిప్పులలో పోటీ పడి నడిచారు. శివ నామస్మరణతో భక్తులు అగ్ని గుండాలలో నడిచారు. ఈ ఉత్సవంలో గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలు విచ్చేసి కార్యక్రమాన్ని తిలకించారు. అంతకుముందు రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని ఆలయ పరిసన ప్రాంతాలలో ఊరేగించారు. మంగళ వాయిద్యాలు, వేదబ్రాహ్మణుల మంత్రాల నడుమ రథయాత్ర సాగింది. ఈ సందర్భంగా భక్తులు తమ ముడుపులు చెల్లించుకుని మొక్కులు



తీర్చుకున్నారు. వివిద గ్రామాలనుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పూజారులు కారువంగ నరసింహాశర్మ, తిరుపతయ్య శర్మ, శంకరశర్మ, గిరి ప్రసాద్‌శర్మ, హరిప్రసాద్‌శర్మ, పాలకమండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి గుండగోని మైసయ్యగౌడ్

...బిజెపి పట్టణ అధ్యక్షుడు సత్యం గౌడ్



**చండూరు రూరల్,27మార్చి,ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి గుండగోని మైసయ్యగౌడ్ 25వ వర్ధంతి వేడుకలను బుధవారం భారత చంద్ర గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైసయ్యగౌడ్ చిత్రపటానికి బిజెపి పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేనేత సమస్యల పరిష్కారం కోసం మండలంలో గల తేరటుపల్లి గ్రామంలో నక్సల్స్ తూటాలకు బలైన మైసయ్యగౌడ్‌ను స్మరించుకున్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కోమటి వీరేశం, రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ బోడ ఆంజనేయులు, సముద్రాల వెంకటేశ్వర్లు, సుదర్శన్‌రెడ్డి నకరికంటి లింగస్వామి, బొబ్బిలి మనోహర్‌రెడ్డి, చెరుపల్లి కృష్ణ, బొబ్బలి శివ, ఇరిగి ఆంజనేయులు, ముమ్మడి వెంకటాచారి, దుస్స గణేష్, తోకల రవీందర్, కోట జానకి రాములు, రావిరాల వెంకటేశం, రావిరాల శ్రీను, కోడి కృష్ణ, కల్లెట్ల రవి, చిట్టిప్రోలు వెంకటేశం, పులకరం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కవాతులో పాల్గొన్న నల్లగొండ డిఎస్పీ శివరామిరెడ్డి,కేంద్ర బలగాలు

**చండూరు,27మార్చి,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలో కేంద్రబలగాలు, చండూరు పోలీసులు కవాతు నిర్వహించారు. నల్లగొండ ఎస్పీ చందనాదీప్తి ఆదేశాలమేరకు రానున్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా గ్రామాలలో, మండలాలలో, మున్సిపాలిటీలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఉండాలని నల్లగొండ డిఎస్పీ శివరామిరెడ్డితోపాటుఎస్ఐలు, సిఐలు కేంద్ర బలగాలు బుధవారం మున్సిపాలిటీలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్లందరూ శాంతిభద్రలతో ఉండాలని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజాస్వామ్యంలో కుల మత లింగబేధం లేకుండా రాజ్యాంగం అందరికీ సమానంగా ఓటు హక్కు కల్పించిందని



అన్నారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. స్థానిక ఎస్‌బిఐ బ్యాంకు, రాజీవ్ గాంధీ విగ్రహంనుండి మున్సిపాలిటీ వీధులలో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చండూరు సిఐ, ఎస్ఐ ఉప్పు సురేష్, మునుగోడు ఎస్ఐ వెంకటేశ్వర్లు, కనగల్ ఎస్ఐ రామకృష్ణ, గట్టుప్పల్ ఎస్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు శ్రీవల్లి సమేత సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి ద్వాదశ బ్రహ్మోత్సవాలు

....స్వామివారి కళ్యాణ మహోత్సవం

**చండూరు రూరల్ 27,మార్చి,ప్రభాతవార్త:**



శ్రీవల్లి సమేత సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి ద్వాదశ బ్రహ్మోత్సవాలు, స్వామివారి కళ్యాణ మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరుగనుంది. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, సహస్ర నామార్చన జరుగుతాయని ఆలయ అర్చకులు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంభ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారి విశిష్టతను వివరించారు. సంతానం, వివాహం, ఉద్యోగం, అరోగ్యం తదితర సమస్యలతో బాధపడేవారు రాహు, కేతు, సర్ప దోషాలు తొలగడానికి ఈ సంతాన సుబ్రమణ్యేశ్వస్వామిని ఒక మండలం ఆరాధన చేస్తే అన్ని బాధలు తొలగుతాయని, మనోవాంఛలు తీరుతాయని తెలిపారు. గ్రామంలోని ప్రజలు, పరిసరప్రాంత, మండలాలు, అన్ని గ్రామాల ప్రజలు ఈ మహోత్సవంలో పాల్గొంటారని అర్చకులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు తూర్పాటి ఆంజనేయులు

**దేవరకొండ, మార్చి 27, ప్రభాతవార్త:**




మండలంలోని ఎల్లారెడ్డిబావి గ్రామం నుండి బుధవారం మాజీ సర్పంచి కడారి రాములు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు తూర్పాటి ఆంజనేయులుతో పాటు కొండపల్లి గెలువయ్య, కప్పరి విష్ణు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ఎంపిపి నల్లగాసు జాన్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని శ్రీధర్‌రెడ్డి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఆర్థిక సహాయం అందజేత

**చండూరు రూరల్,27మార్చి,ప్రభాతవార్త:**



చండూరు మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన కురూపాటి కుమార్ ఇటీవల మరణించారు. ఈ విషయంపై సామాజిక, ఉధ్యమ నాయకుడు, సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కాసాల వెంకట్‌రెడ్డి బుధవారం కుమార్ ఇంటికి వెళ్లి వారి కటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం కుమార్ సతీమణి మమతకు 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టాల్లో ఉన్న పేద ప్రజలకు ఉన్నంతలో సహాయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

## వైభవంగా కొడవటంచ జాతర..

-ఘనంగా లక్ష్మీనరసింహస్వామి నాగబలి

-ముగిసిన నరసింహుడి బ్రహ్మోత్సవాలు

**రేగొండ, మార్చి 27, ప్రభాతవార్త**

మండలంలోని శ్రీ కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి జాతర వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఆలయ పూజారులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. నాగవల్లి వేడుకల సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి అండాలమ్మ, గోదాదేవి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో మండపానికి తీసుకువెళ్లారు. రకరకాల పూలతో అలంకరించిన మండపంలో ఉత్సవ విగ్రహాలకు వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ నాగబలి వేడుకలను నిర్వహించారు. ఈవేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నలుమూలల నుండి భక్తులు తరలివచ్చారు. నాగబల్లి వేడుకలు కన్నుల పండువగా జరిగింది. నాగబలి కార్యక్రమంతో నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. జాతరలో సేవలందించిన ప్రత్యేక అధఙకారులకు, పోలీస్ అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, ఎన్‌సిసి, స్కౌట్ విద్యార్థులకు, పారిశుద్ధ్య కార్మికులను ఆలయ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి, ఈఓ శ్రీనివాసులు సన్మానించి అభినందనలు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా కొడవటంచ గ్రామంలో పారిశుద్ధ్య నివారణ చర్యలను ఎప్పటికప్పుడు చేపట్టామని, గ్రామంలో వీధిలైట్లను ఏర్పాటు చేశామని, తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూశామని స్పెషల్ అధికారి మైథిలి, పంచాయతీ కార్యదర్శి అమూల్య తెలిపారు. జాతరను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆలయ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాతరను విజయవంతం చేశామని, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారని ఈఓ శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న తనిఖీలు

-టౌన్ ఎస్సై అరుణ

**మహబూబాబాద్,మార్చి 27,ప్రభాతవార్త**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టౌన్ ఎస్సై అరుణ ఆధ్వర్యంలో బుధవారం ప్రధాన రహదారిపై వచ్చే వాహనాలను ఆర్థిగార్డెన్ వద్ద వాహన తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి వాహనాన్ని ఆపి క్షున్నంగా తనిఖి చేసి కారులో ఉన్న బ్యాగులను పరిశీలించారు. ఈ తనిఖీల్లో సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన గోగులమ్మ వార్షిక బ్రహ్మోత్సవాలు

### ఆదివారం అమ్మవారికి బోనాలసమర్పణ

నార్కట్‌పల్లి, మార్చి 27 ప్రభాతవార్త

మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలో హాసిని ఎస్టేట్స్ వాసవి శాండల్ కౌంటీలో కొలువై ఉన్న శ్రీ గోగులమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవాలు ఘనంగా జరిగినవి. ఉత్సవాలలో భాగంగా మంగళవారం సాయంకాలం అగ్ని ప్రతిష్ట, ప్రధాన హోమములు ధ్వజా రోహణ, మంత్రపుష్పము తీర్థప్రసాద వితరణ అనంతరం లింగోటం గ్రామం ప్రధాన వీధులలో అమ్మవారిని ఊరేగించి గ్రామ ప్రదక్షిణ నిర్వహించారు. అమ్మవారికి గ్రామ ప్రజలు అడుగడుగునా హారతులతో స్వాగతం పలికి తమను కాపాడాలని కోరుకున్నారు. బుధవారం పూజా కార్యక్రమాలలో భాగంగా గవ్యాంత పూజలు, పంచామృత సహిత విశేష అభిషేకములు, అష్టోత్తర శతకలశ స్థాపన (108), సహస్ర కదళీ ఫలార్చన (1000), విశేషాలంకరణ, నవదుర్గ హోమము, మహాపూర్ణాహుతి, కుంభాభిషేకము, వేదాశీర్వచనము, తీర్థప్రసాద వితరణ, మధ్యాహ్నం అన్న సంతర్పణ కార్య క్రమాలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య మహాపూర్ణాహుతితో బ్రహ్మోత్సవాలు ముగిసినప్పటికీ ఆదివారం అమ్మవారికి బోనాల సమర్పణ ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని



అమ్మవారికి బోనాలు సమర్పించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఎస్టేట్స్ చైర్మన్ మరయుఉ మేనేజింగ్ డైరెక్టర్ కుంచారపు నవీన - రవి దంపతులు కోరారు. ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి, ముఖ్యంగా అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దీవెనలు పొందిన తమ వినియోగదారులకు , గ్రామస్థులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార యరకమంలో ఆర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలను అందించాలి

నార్కట్‌పల్లి, మార్చి 27 ప్రభాతవార్త

ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా ఉండే మీసేవా కేంద్రాలు ప్రజలకు మేరుగైన సేవలందించాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. బుధవారం మండలంలోని అమ్మనబోలు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వినాయక మీసేవ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామస్తులు రెవెన్యూ అవసరాలకు ఎంఆర్ఓ కార్యాలయానికి వెళ్ళే వ్యయ ప్రయాసలను తగ్గించాలని సూచించారు. కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, స్థానిక ఎంపిటిసి కొంపెల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరశురామ్, మాజి సర్పంచ్ యాదయ్య, సీనియర్ నాయకులు జక్క మురళి, సురుగు కుమార్ గౌడ్, చిలుకూరి



మల్లేష్, మిడిదొడ్డి రాజు, కన్నెబోయిన లక్ష్మయ్య, గిన్నెల శివప్రసాద్ చారి, వార్డు సభ్యులు కాటమయ్య, స్వామి గౌడ్, మీసేవ కేంద్ర నిర్వాహకులు షేక్ జహంగీర్, అంతటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుతో ఎంతో ప్రయోజనం

– ఎస్ఐ సైదిరెడ్డి

చింతలపాలెం మార్చి 27 ప్రభాతవార్త



మారుతున్న సమాజంలో అన్ని రంగాలలో సిసి కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని ఎస్ఐ సైదిరెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యాపారస్థులకు, దుకాణాల సముదాయాల యజమానులకు సిసి కెమెరాలపై అవగాహన కల్పి ంచారు. నేరాలు జరిగినపుడు సిసికెమెరాల వాస్తవాలు బయట పెట్టేందుకు ఉపయోగపడతాయన్నారు. నేరాలలో నిందితులను రుజువు చేసేందుకు దోహదం చేస్తాయని తెలిపారు. సిసి కెమెరాలతో వచ్చీ పోయే వారి కదిలికలను తెలుసుకోవచ్చున్నారు. ఒక్కొక్క సిసి కెమెరాల వంద మంది పోలీసు సిబ్బంది నేత్రాలతో సమానం అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు సహకరిస్తాయన్నారు. కోర్టులో సిసి కెమెరాల సాక్ష్యం బలంగా నిలుస్తుందని, నేరస్థులు తప్పించుకునే అవకాశం ఉండదన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిసి కెమెరాలు సహకరిస్తాయని వివరించారు.

## అవినీతి అంతమే ఏసీబీ లక్ష్యం

మోత్కూర్ ప్రభాతవార్త:



అవినీతిని అంతమందించడమే ఏసీబీ లక్ష్యమని అందులో ఎంతటివారైనా వారిని ఉపేక్షించేది లేదని నల్గొండ జిల్లా ఏసీబీ డిఎస్‌పి జగదీశ్ చంద్ర అన్నారు. మోత్కూర్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మోత్కూర్ మండల పరిధిలోని పొడిచేడు గ్రామ సెక్రెటరీ సీహెచ్. కిరణ్‌కుమార్‌ను రెడ్హాండెడ్‌గా లంచం తీసుకుంటూ పట్టుకున్న సందర్భంగా కేసు నమోదు చేసి అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా పనిచేయాల్సి న అధికారులు లంచాలకు ఆశపడి ప్రజలకు ఆటంకం కలిగిస్తే ఉపేక్షించేది లేదని, ఎంతటి వారైనా శిక్షకు ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. పేద ప్రజల వద్ద ప్రభుత్వ సంక్షేమ పథకాలు గాని లబ్ధిదారుల వద్దగాని లంచాలు అడిగినట్లయితే ఏసీబీ ఫోన్ నెంబర్లను అధికారింగా ఆయన ప్రకటించారు. ఎవరైనా లంచాలు అడిగినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1064కు ఎప్పుడైనా ఫోన్ చేయవచ్చని బాధితులు యొక్క పేర్లను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సబ్ ఇన్‌స్పెక్టర్లు రామారావు, వెంకట్రావు పాల్గొన్నారు.

## సిపిఎస్ బాధిత కుటుంబానికి టీఎస్‌సీపీఎస్ ఈ యు ఆర్థిక సహాయం

కొత్తగూడ మార్చి 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల యందు ఆంగ్ల ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కీర్తిశేషులు సిద్దబోయిన సువర్ణ కిడ్నీ సంబందిత వ్యాదితో బాధపడుతూ ఇటీవల మృతిచెందడం జరిగింది. సువర్ణ మరణాంతరం వారి కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కోవడంతో ఇటి విషయాన్ని గమనించిన టిఎస్‌సిపిఎస్ ఈయు కొత్తగూడ, గంగారం మండల శాఖల ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అండదండగా నిలవాలని తలచి మండల వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు మరియు ఉద్యోగులు పెద్ద మనసుతో స్పందించి తోటి ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని ప్రధానోపాధ్యాయురాలు వాసం రాజమ్మ చేతుల మీదుగా 30 వేలు అందజేశారు. అనంతరం 2024 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శులు వాసం ప్రభాకర్, సువర్ణపాక కృష్ణ, వ ఏడిగ సుధాకర్, కోశాధికారి విజేందర్, నీలం రమేష్, పా తశ్యాంప్రస ాద్, సుభాష్, రాజేంద్ర, అశోక్, ప్రభాకర్, ఈరులాల్, రాఘవులు, చంద్రయ్య, శ్యావ ఎల, శ్రీలత, రమాదేవి, విజయ, లలిత, వసంత, ప్రేమ్‌సాగర్ పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు.




## మండల సర్వసభ సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ

బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు



**నకిరేకల్, మార్చి 27, ప్రభాతవార్త:-** స్థానిక నకిరేకల్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ గ్రామాలలో తలెత్తుతున్న నీటి సమస్యపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గత సంవత్సరం వర్షాలు సరిగా పడక ప్రాజెక్టులో నీరు లేక చెరువులు కుంటలు ఎండిపోయి గ్రామాల్లో తీవ్రమైన నీటి ఎద్దడి ఎదురవుతున్నాయని తన దృష్టికి వచ్చింది గ్రామాల్లో మంచినీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైతే రైతుల బోర్ల నుండి నీటిని తీసుకొని అవసరం ఉన్న చోట నూతన పైపులైన్లు వేసి గ్రామాలలలోకి నీరు అందజేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం అయినది అనంతరం మిషన్ భగీరథ నీటి సరఫరాలలో సమస్యలు తెలత్తకుండా ఎప్పటికప్పుడు అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండాలి ఐకెపి సెంటర్ నిర్వహణలో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో, ఎంఈఓ మండలంలోని ఎంపీటీసీలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రాన్ని అక్కెనపల్లిలోనే కొనసాగించాలి

నార్కట్‌పల్లి, మార్చి 27 ప్రభాతవార్త

అక్కెనపల్లి గ్రామానికి చెందిన మీసేవా కేంద్రాన్ని అక్రమంగా అమ్మనబోలు గ్రామానికి తరలించడం పట్ల గ్రామస్థులు విరోధం తెలుపుతున్నారు. అక్కెనపల్లి మాజి ఎంపిటిసి సీనియర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొమ్ము యాదయ్య బుధవారం అమ్మనబోలు గ్రామంలో ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాన్ని వెంటనే రద్దు చేయాలని దానిని తిరిగి అక్కెనపల్లిలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో మీసేవ కేంద్రం లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, పరిసర గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని , అయితే అక్కెనపల్లి గ్రామానికి చెందిన మీసేవా కేంద్రాన్ని అమ్మనబోలుకు తరలించడం సరైన విషయం కాదని ఇది ఎకప్పటికీ సమంజసం కాదని, దీనిని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఈ విషయమై కలెక్టరుకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## మోకాళ్ళ పల్లి లో వాటర్ ప్లాట్‌ను ప్రారంబించిన మంత్రి సీతక్క

కొత్తగూడ మార్చి 27 ప్రభాతవార్త

రోటరీ క్లబ్ నర్సంపేట వారి ఆరిఆధ్వర్యంలో స్వర్గీయ కొదుమురు శైలజ జ్ఞాపకార్థం మండలంలోని మోకాళ్ళపల్లి గ్రామములో నీటి శుద్ధీకరణ యంత్రాలను రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయసీతక్క రిబ్బన్ కట్‌చేసి ప్రాంభించారు. ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల ఆంతంలో ఉంటున్న గ్రామ ప్రజల నీటిని శుద్ధి చేసి దాహాన్ని తీర్చేందుకు రోటరీ క్లబు ఏర్పాటు చేసినందుకు హర్షంవ్యక్తం చేశారు. మరేన్నో కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్‌రెడ్డి, శరత్‌బాబు, కోటేశ్వరరావు, రోటరీ క్లబ్ సభ్యులు ప్రవీణ్, సైప సురేష్, శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వేసవిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



భువనగిరి ప్రభాతవార్త: తాగునీటికి ఇబ్బందులు కలుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలతో గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సరఫరాపై సమీక్షిస్తూ గ్రామాలలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఎర్పడకుండా క్షేత్రస్థాయిలో నీటి లభ్యత, సరఫరాలపై పర్యవేక్షిస్తుండాలని, పైపులైన్ల లీకేజీలను అరికట్టాలని, నీటి వృధాను అరికట్టాలని, పనిచేయని చేతి పంపులు, బోరు పంపులను వెంటనే మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్, జిల్లా పంచాయతీ అధికారి సునంద, ఆ ర్ డ బ్ల్యు ఎ స్ సూపరింటెండెంట్ ఇంజనీరు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి అమలులో ప్రజలు, మీడియా సహకరించాలి

## తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయొద్దు

## సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే




ప్రభాతవార్త సూర్యాపేట: మే నెలలో నిర్వహిస్తున్న పార్లమెంట్ ఎన్నికల నియమావళి అమలుకు ప్రజలు, మీడియా సహకరించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే కోరారు. ఎన్నికల నియమావళి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి బుధవారం ఎస్పీ కార్యాలయం నందు నిర్వహించి మీడియా ది మీట్ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుకు గాను పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని చెప్పారు. ఇతర శాఖలతోని కలుపుకొని సమన్వయంతో ముందుకు పోతున్నామని వెల్లడించారు. తప్పుడు సమాచారాన్ని పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో సోషల్ మీడియాలో, వాట్సాప్‌లలో ప్రచారం చేయవద్దని కోరారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఎస్పి సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ మేక నాగేశ్వరరావు, ఏఆర్ అదనపు ఎస్పి జనర్ధన్ రెడ్డి, సూర్యాపేట డిఎస్పి రవి, కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డిలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# విపత్తుల నివారణపై అవగాహన కలిగి ఉండాలి : అదనపు కలెక్టర్ బి.ఎస్.లత



ప్రభాతవార్త సూర్యాపేట: ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే విపత్తులను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర విపత్తుల సంస్థ, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. విపత్తుల సమయాల్లో ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణలో ఎదురయ్యే ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పీ నాగేశ్వరరావు, జెడ్పీ సీఈఓ అప్పారావు, డిఎఫ్ఓ సతీష్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, రాష్ట్ర విపత్తుల మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని చెక్ పోస్టుల్లో తనిఖీలు ముమ్మరం

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకట్రావు



ప్రభాతవార్త సూర్యాపేట: లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని చెక్ పోస్టలలో నిఘా పెంచామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ తెలిపారు. ఎఫ్ఎస్‌టి, అలాగే ఎస్ఎస్‌టీ, పోలీస్, ఎక్సైజ్ టీములు నిరంతరం ముమ్మర తనిఖీలు చేస్తున్నాయని తెలిపారు. తనిఖీలలో స్వాధీనం చేసుకున్న నగదు, బంగారం, వెండి, ఇతర సామాగ్రిని కలెక్టరేట్‌లోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్ర పరిచి తదుపరి కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ సెల్ నుండి బాధితులు ఆధారాలు చూపితే తిరిగి అందజేయడం జరుగుతందని తెలిపారు. అదేవిధంగా స్వాధీనం చేసుకున్న వస్తువులకు తప్పకుండా రసీదు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.

# అడుగంటిన భూగర్భ జలాలు

## ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో అధికార యంత్రాంగం



భువనగిరి, ప్రభాతవార్త :: భూగర్భజలాలు అడుగంటిపోయి నీటి వనరులు పాతాళానికి పడిపోయాయి. మండె ఎండలతో సతమతమవుతున్న ప్రజానీకానికి త్రాగునీటి సమస్య కొన్ని ప్రాంతాల్లో వెంటాడుతోంది. యాదాద్రి జిల్లాలో ఆలేరు, ఆత్మకూరు(ఎం), బొమ్మలరామారం, తుర్కపల్లి, యాదగిరిగుట్ట, మోటకొండూర్, గుండాల, భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ మండలాల పరిధిలోని 549 ఆవాస గ్రామాలకు ఘనపురంగుట్ట రిజర్వాయర్ నుంచి గోదావరి నదీ జలాలను త్రాగునీటి కోసం తీసుకురావడం జరుగుతుంది. కృష్ణ జలాలను చౌటుప్పల్ మండలం, నారాయణపురం, పోచంపల్లి, వలిగొండ మండలాల పరిధిలోని 144 ఆవాస గ్రామాలకు ఏ.కే.బీఆర్ నుంచి అందించడం జరుగుతుంది. పానగళ్ళు రిజర్వాయర్ నుంచి రామన్నపేట, మోత్కూరు, అడ్డగూడూరు మండలాల 76 ఆవాస గ్రామాలకు త్రాగునీటి సరఫరా జరుగుతుంది. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 17 మండలాల పరిధిలో గల 481 గ్రామపంచాయతీలకు నీటి సరఫరా జరగాల్సి ఉన్నప్పటికి జలపాతాలు పాతాళానికి పడిపోవడంతో గుండాల, రాజాపేట, ఆత్మకూరు(ఎం) తదితర మండలాల పరిధిలోని కొన్ని గ్రామాల్లో అద్దె బోర్లు లీజుకు తీసుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకు అధికార యంత్రాంగం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. ఇదిలా ఉండగా గుండాల మండలం పెద్దబడిశాల, కొంగాల, సుద్దాల గ్రామాలలో వ్యవసాయ బావులను లీజుకు తీసుకుని పల్లె ప్రజానీకానికి గొంతులు తడుపుతూ దాహార్తిని తీర్చుతున్నారు. వాస్తవంగా మిషన్ భగీరథ పథకం కింద గ్రామాల్లోని ప్రతి వ్యక్తికి 100 లీటర్లు, పట్టణ ప్రాంతంలోని ప్రతి వ్యక్తికి 130 లీటర్లను అందించేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ఆశించిన స్థాయిలో మిషన్ భగీరథ నీళ్ళు రాకపోవడంతో గ్రామాలకు సమీపంలోని అద్దె బోర్లను, వ్యవసాయ బావులను లీజుకు తీసుకుని వేసవి సీజన్ నుంచి గండం గట్టెకేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక ప్రతిపాదనలు సిద్ధం చేసి స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోతుండడంతో తక్షణమే స్పందిస్తూ నిధులు మంజూరు చేస్తుండడంతో అధికారులకు ఒకింత ఉపశమనం లభిస్తుంది. వాస్తవంగా యాదాద్రి జిల్లా పరిదిలో 66.33 ఎం.ఎల్ వాటర్ ప్రతి రోజు సరఫరా జరుగుతున్నట్లు అధికారుల గణంకాలు వెల్లడిస్తున్నాయి. ఇదిలా 220.34 కోట్లతో కొత్తగా 564 వాటర్ ట్యాంకులను నిర్మించడంతో పాటు 1952.948 కిలోమీటర్ల పైపులైన్‌లను ఏర్పాటు చేసి కొత్తగా 1,42,903 ఇండ్లకు నల్లా కనెక్షన్‌ల ద్వారా మిషన్ భగీరథ నీళ్ళను సరఫరా చేస్తున్నట్లు ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా జిల్లా పరిధిలోని వివిధ మండలాల పరిధిలో గల ఆవాసాల్లో నీటి ఎద్దడి నెలకొంటే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునేలా అధికారులతో జిల్లా ఉన్నతాధికారులు నిధులు మంజూరు చేసేలా సంసిద్ధత వ్యక్తం చేసే అవసరం ఎంతైనా ఉంది.

### దాహార్తిని తీర్చేందుకు ఎన్ని నిధులైనా మంజూరు చేయిస్తా

### ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



వేసవి సీజన్ నుంచి ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రభుత్వం ఎన్ని నిధులైనా మంజూరు చేయడానికి సిద్ధంగా ఉందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన స్పెషల్ డెవెలప్‌మెంట్ నిధుల కింద మంజూరైన రూ.10కోట్లలో రూ.2కోట్ల నిధులను నీటి సమస్య పరిష్కారానికే వినియోగించడం జరుగుతుందని, నీటి సమస్య గల గ్రామాలను గుర్తించి అధికారులు ప్రతిపాదన పంపిస్తే నిధులు తక్షణమే మంజూరు చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్ ప్రకటించారు.

# ఎన్నికల అధికారులకు రెండు రోజులపాటు శిక్షణ

భువనగిరి ప్రభాతవార్త: వచ్చే ఏప్రిల్ 1, 2వ తేదీలలో రెండు రోజుల పాటు ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కె.జెండగే తెలిపారు. బుధవారం కాన్ఫరెన్స్ హాలులో ఆయన పీఓ, ఏపీఓల శిక్షణ కార్యక్రమాల ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 1, 2 తేదీలలో రెండు రోజుల పాటు భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో ఉదయం 9 గంటల నుండి 1:30 గంటల వరకు, మధ్యాహ్నం 1:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ పిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రామలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో విధులు కేటాయించిన ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండి ఎన్నికల విధులకు హాజరు కావాలని, ఎలాంటి మినహాయింపు లేదని, ఎవరైనా విధులకు గైర్హాజరు అయితే రిప్రజెంటేటివ్ ఆఫ్ పీపుల్ యాక్ట్ 1951 ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పీఓ, ఏపీఓ అధికారుల పాత్ర కీలకమని, పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల, ఈవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన కలిగించాలని, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణ, ప్రీసైడింగ్ అధికారుల హ్యాండ్ బుకలోని ప్రతి అంశాన్ని వారికి వివరించాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్లఓ సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని పొందడం, ఫారములు, కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికేట్ ఇచ్చే విధానంపై, ఈవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాటులో 7 సెక్షన్‌లలో వచ్చే స్లిప్స్‌పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్‌పై అవగాహన కలిగించాలని, పోలింగుకు 90 నిమిషాల ముందు మాక్ పోల్ నిర్వహణ, మాక్ పోల్ సమయంలో కనీసం 50 ఓట్లు వేయడం, నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవడం, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవడం, పోలింగ్ స్టేసన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం-7లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓట్లపై అవగాహన, పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్‌లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వడం, ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్‌లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయడంపై రీసెర్చ్ పర్సన్స్(అసెంబ్లీ స్థాయి ట్రైనర్స్) తగిన శిక్షణ అందించాలని తెలిపారు. శిక్షణ తరగతులకు హాజరయ్యే పీఓ, ఏపీఓల నుండి పోస్టల్ బ్యాలెట్ 12, 12-ఏ ఫామ్స్ ద్వారా వివరాలను పొందాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, రెవెన్యూ డివిజనల్ అధికారులు అమరేందర్, శేఖర్ రెడ్డి, నోడల్ అధికారులు కే.నారాయణ రెడ్డి, జయపాల్ రెడ్డి, విద్యాసాగర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన ప్రసాద్, తహసిల్దారులు, జిల్లా స్థాయి ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథ రెడ్డి, అసెంబ్లీ స్థాయి ట్రైనర్స్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.





# పాలకుల నిర్లక్ష్యంతో ఒట్టిపోయిన రాయి చెరువు : ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి



పెన్‌పహాడ్, 27మార్చి, ప్రభాతవార్త: గత నాలుగేండ్లుగా మండు వేసవిలో కూడా మత్తడి దూకిన రావి చెరువు పాలకుల నిర్లక్ష్యంతో నేడు ఒట్టిపోయి ె ై త ు ల క ు శా ప ం గా వ ా రి ం ద ని వ ా జి వ ు ం త్రి, సూర్యాపేట నియోజకవర్గ శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మాచారం గ్రామ సమీపంలో ఉన్న ఒట్టిపోయిన రావి చెరువును పరిశీలించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గేట్లు తెరుచుడు కొట్లాటలే తప్ప కాళేశ్వరంలో ఉన్న మిగులు జలాలతో చెరువులు నింపకపోవడం దురదృష్టకరం అన్నారు. బీఆర్ఎస్‌పై కోపంతో రైతులకు శిక్షలు వేసిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. రావిచెరువు కింద మాచారం, ధూపాడ్, లిఫ్టుల కింద ధూపాడు, పొట్లపాడు, అనంతరం అన్నారం గ్రామాలలో సుమారు 700ల ఎకరాల పంటలు ఎండిపోయాయని అన్నారు. పంట నష్టం కింద ప్రతి రైతుకు ఎకరాకు 25 వేల రూపాయల పంట నష్టం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పొట్లపాడు గ్రామానికి చెందిన నారాయణ రామచంద్రారెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను, ఇటీవల విద్యుత్ షాక్‌తో గురై మృతి చెందిన నారాయణగూడ గ్రామానికి చెందిన నారాయణ లింగారెడ్డి కుటుంబాన్ని, అదే గ్రామానికి చెందిన అనారోగ్యంతో మృతి చెందిన నిమ్మల వెంకన్న కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో వారి వెంట ఎంపిపి నెమ్మాది భిక్షం, మండలపార్టీ అధ్యక్షుడు యుగందర్, పిఏసిఎస్ చైర్మన్ నాథాల జానకిరామరెడ్డి, ముదిరెడ్డి రాజేష్‌రెడ్డి, పొదిలి నాగార్జున, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.





# గ్రామ పంచాయితీ స్థలాన్ని కాపాడాలి



నార్కట్‌పల్లి, మార్చి 27 ప్రభాతవార్త : నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని కూరగాయల అంగడి స్థలంలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించి గ్రామ పంచాయితీకి చెందిన స్థలాన్ని కాపాడాలని కోరుతూ నార్కట్‌పల్లి పరిరోణ సమితి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం సభ్యులు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పంచాయితీకి చెందిన స్థలంలో ఆక్రమణదారులు యధేచ్ఛగా నిర్మాణాలు చేపట్టి వ్యాపారాలు చేస్తున్నారని ఆ రో వి ం చా ర ు. ప ం చా ం యి తీ అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా చలనం లేకపోవడంతో కలెక్టర్, డిపిఓ, డిఎస్‌పి, ఆర్డీఓలకు కూడా వినతి పత్రాన్ని అందజేసినట్లు ఎ ా ం ర ు తెలిపారు. విషయం మరింత తీవ్రతరం అయి గ్రామస్థులు ఎదురుతిరిగేలోపు అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు చెందిన ఆస్తిని కాపాడాలని పోరాటం చేస్తున్న తమపై అక్రమ కూసులు బాయించడమే కాకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని, వాటికి భయపడకుండా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణదారుల నుండి విడిఇంచేందుకు శక్తి వంచన లేకుండా శ్రమిస్తామని పేర్కొన్నారు. గత రెండు నెలల క్రితం ఆర్డీఓ, డిఎస్పీల ఆదేశాల మేరకు ప్రభుత్వ భూములలో నిర్వహిస్తున్న మాంసాహార దుకాణాలను మూసివేసేందుకు ఆదేశాలు జారీ చేసి మూయించినా అధికారులు మళ్ళీ తెరిపించడంలో ఆతర్యం ఎంటోనని వారు ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల ప్రజల మధ్య విరోధాలు పెరిగి శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశాలున్నందువల్ల వెంటనే చట్టరిత్యా తగు చర్యలు తీసుకుని ఉన్న ఆధారాలను బట్టి సమస్య మరింత జటిలం కాకుండా చూడాలని, లేదంటే ప్రజలు తిరగబడే రోజు ఎంతో దూరంలో లేదని అన్నారు. గ్రామంలో జరుగుతున్న సంఘటనలను ప్రజలు కూడా గమనిస్తున్నారని అన్నారు. వినతిపత్రం అందించిన వారిలో సమితి సభ్యులు మేడబోయిన శ్రీనివాస్ యాదవ్, నోముల నాగరాజు, గూడూరు అంజిరెడ్డి, నడింపల్లి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి

## -వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

*మిర్యాలగూడ, మార్చి 27 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని పాతబస్టాండ్‌లో గల నేతాజీ కూరగాయల మార్కెట్‌లో ట్రాఫిక్ సమస్యపై బుధవారం మిర్యాలగూడ డివిజనల్ పోలీస్ అధికారి రాజశేఖర్‌రాజు ఆదేశాల మేరకు రెండవ పట్టణ సిఐ నాగార్జున అధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్‌తో కలిసి సిబ్బంది స్థానిక కూరగాయల మార్కెట్, కిరణాషాపులకు వచ్చే వినియోగదారుల వాహనాల పార్కింగ్ ట్రాఫిక్ నియంత్రణపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, నిర్ధేశించి ప్రదేశంలో వాహనాలు నిలపడంతో పాటు, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వ్యాపారస్తులు వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. రహదారిపైకి వచ్చిన షాపులను వెనుకకు జరిపించడం, వాహనదారులు పాదాచారులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అదే విధంగా రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా చేపట్టిన పనులతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని, తోపుడుబండ్ల వ్యాపారులకు పలు సూచనలు చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్ మాట్లాడుతూ పట్టణంలోని సాగర్ రోడ్డును అక్రమించిన పుట్పాత్, తోపుడు బండ్లను మన ఊరు విశాలం పేరుతో క్రమబద్ధికరించారు. వ్యాపారులు తమ తమ హద్దుల్లో





ఉంటూ రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా ప్రజలకు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ ఎస్ఐ కృష్ణయ్య, ఎఎస్ఐ మట్టయ్య, హెడ్‌కానిస్టేబుల్ మాన్సింగ్, సిబ్బంది కోడిరెక్క కిరణ్‌కుమార్, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా శ్రీతిరుపతమ్మ తల్లి ఊరేగింపు మహోత్సవం

*మేళ్లచెరువు మార్చి 27 ప్రభాతవార్త*

స్థానిక శ్రీతిరుపతమ్మతల్లి, శ్రీగోపయ్యస్వామివారి ఆలయంలో బుధవారం స్వామివారిని అమ్మవారిని విశేష పూలమాలలతో అలంకరించి అభిషేకములు నిర్వహించి తదుపరి మేళతాళములతో, భజన కోలాటములతో గ్రామ పురవీధులలో ఊరేగింపు మహోత్సవ కార్య క్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. మండలంలోని వేపలమాదారం గ్రామంలో వేంచే సియున్న శ్రీతిరుపతమ్మతల్లి, శ్రీగోపయ్యస్వామివార్ల ఊరేగింపు ఉత్సవం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కన్నులపండువగా సాగాయి. ఈ కార్యక్రమాలలో బత్తుల సాంబయ్య, గోవిందాచారి, కొండలరావు, శ్రీనివాసరావుతోపాటు తిరునాళ్ల జాతర కమిటీలసభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కోదండ రామాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

*మిర్యాలగూడ,మార్చి 27 ప్రభాతవార్త*





మిర్యాలగూడ మండలంలోని ముల్కలకాలువ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీకోదండ రామాలయ విగ్రహ ప్రతిష్ట పురస్కరించుకొని బుధవారం శాస్త్రోక్తంగా పూజలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు వేర్వేరుగా హాజరై ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అలయకమిటి ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, తాజా మాజీ సర్పంచ్ బోగబోయిన రాజుయాదవ్, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, సకినాల హరిప్రసాద్, మాజీ ఎంపిటిసి రవీంద్రవరప్రసాద్, హన్ను, శేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జోష్‌గౌడ్, బసవయ్య, రాగిరెడ్డి జగ్గారెడ్డి, చలపలిరావు, వెంకటేష్‌గౌడ్, బోగబోయిన ఉపేందర్‌యాదవ్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకోవాలి

### - సిఐ జి.చరమందరాజు

*హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 27 ప్రభాతవార్త*




రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్లు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని సిఐ జి.చరమందరాజు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంతోపాటు గోపాలపురం, బూరుగడ్డ, వేపలసింగారం గ్రామాలలో పోలీస్, పారామిలటరీ దళాలతో కవాతు నిర్వహించి ఓటర్లను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఓటును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వేసినపుడే నిజమైన ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవచ్చున్నారు. ప్రజాస్వామ్యంలో ఓ టు హక్కు విలువ ప్రతి ఒక్కరు తెలుసుకొని చైతన్యంతో దానిని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి.ముత్తయ్య, పారామిలటరీ సిబ్బంది, స్థా నిక పోలీసులు ఉన్నారు.

# పన్ను బకాయి చెల్లించకపోవడంతో వివిసి ట్రాక్టర్‌షోరూమ్ సీజ్

## -మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్

*మిర్యాలగూడ, మార్చి 27 ప్రభాతవార్త*

పేరుకపోయిన పాత బకాయిదారులకు రెడ్ నోటీసులు ఇచ్చినప్పటికీ వారి నుండి ఎలాంటి స్పందన రాలేదని, ప్రభుత్వం వడ్డీపై 90శాతం రాయితీని కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకపోవడంతో బుధవారం మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అధ్వర్యంలో వివిసి ట్రాక్టర్ షోరూమ్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వివిసి ట్రాక్టర్‌షోరూమ్ యాజమాన్యం రూ.8లక్షల 90వేల 451లు బకాయిలు ఉండగా ప్రభుత్వం వడీపై 90శాతం రాయితీని కల్పించడంతో లక్షా12వేల915రూపాయలు పోను మిగిలిన 7లక్షల 77వేల 536లు చెల్లించాలని ముందస్తూ రెడ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని, వారి నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో షోరూమ్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. పాత బకాయిదారులకు వడ్డీపై 90శాతం రాయితీని ఈనెల 31వ తేది వరకు వినియోగించుకోవాలన్నారు. పాత బకాయిదారులు అస్తి పన్నులను చెల్లించకుంటే ఊరుకునేది లేదని, వారు ఎంతటి వారైనా తప్పని సరిగా అస్తి పన్నులను చెల్లించాలన్నారు. ఇప్పటికైనా అస్తిపన్ను పాతబకాయిలను వన్‌టైం సెటిల్‌మెంట్ కింద చెల్లించుకునే అవకాశం



ఉందన్నారు. ఈ అవకాశాన్ని పాత బకాయిదారులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అయన వెంట మున్సిపల్ అర్ఓ కళ్యాణి, మున్సిపల్ రెవిన్యూ ఇన్స్‌పెక్టర్లు రాకేష్‌కుమార్, రవి, బిల్‌కలెక్టర్లు యాదగిరి, ఖలీల్, బిక్షం, రమేష్, ఎల్లయ్య, సురేష్, సిబ్బంది సైదులు, శ్రీనులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*మఠంపల్లి మార్చి 27 ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో మండలానికి చెందిన లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన బుధవారం వరంగల్‌లో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి బంధువులు తెలిపినవివరాల ప్రకారం మఠంపల్లి మండలం బక్కలచ్చితండాకు చెందిన బాణోతు మోహన్‌నాయక్ (29) వృత్తి రీత్యా లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మండలకేంద్రంలోని ఒక సిమెంట్ పరి శ్రమ నుండి సిమెంట్ లోడ్ తీసుకొని వెళుతుండగా వరంగల్ సమీపంలో ఎదురుగా వస్తున్న గేదెలను తప్పించబోయి ఆగి ఉన్న లారీని ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ ముందుభాగం పూర్తిగా నుజ్జు నుజ్జుకావడంతో మృతదేహం ఛిద్రమైంది. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.లారీ ప్రమాదంలో గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందటంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. పేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారన్నారు.



## వ్యభిచార గృహాలపై పోలీసులు దాడులు

### 10మంది యువకులు, 8మంది మహిళల అరెస్ట్

*మిర్యాలగూడ, మార్చి 27 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీలో వ్యభిచారం చేస్తున్న ఇండ్లపై బుధవారం ఒన్‌టౌన్ పోలీసులు అకస్మికంగా దాడులు చేశారు. ఈ దాడుల్లో పది యువకులతో పాటు 8మంది మహిళలు పట్టుబడినట్లు తెలిపారు. వారితో పాటు వ్యభిచార గృహాలు నిర్వహిస్తున్న మరో ఐదుగురు, 4 ద్విచక్రవాహనాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకని విచారిస్తున్నట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

# వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా నివారణ చర్యలు చేపట్టాలి

## మండల ప్రత్యేక అధికారి సుధాకర్‌రెడ్డి



నూతనకల్,27మార్చి,(ప్రభాతవార్త):

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా నివారణ చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి సుధాకర్‌రెడ్డి అన్నారు.బుధవారం ఆయా గ్రామ పంచాయతీలలో ఉన్న బోర్లను,చేతి పంపులను పరిశీలించి నీటి ఎద్దడి ఉన్న గ్రామ పంచాయతీలలో అద్దె బోర్లు తీసుకోవాడానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు,ఎంపిడివో సునీత,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గుండురావు, పంచాయతీ కార్యదర్శులు శర్మ,ఫరూక్, అనిల్,సత్యవతి,గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

## - బిసి విద్యార్థి సంక్షేమ సంఘం హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు కొమర్రాజు వెంకట్



నేరేడుచర్లటౌన్ మార్చి 27 ప్రభాతవార్త

పెంచిన టెట్ పరీక్ష ఫీజు తక్షణమే తగ్గించాలని బిసి విద్యార్థి సంక్షేమ సంఘం హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు కొమర్రాజు వెంకట్ డిమాండ్ చేశారు. బుధవారం నేరేడుచర్లలో విలేకరులతో మాట్లాడారు. టెట్ పరీక్ష ఫీజు అధికంగా పెంచడంవల్ల నిరుద్యోగులపై పెనుభారం పడుతుందని, గతంలో ఒక పేపర్ రాస్తే రూ.200, 2 పేపర్లు రాస్తే రూ.300 ఫీజు ఉండేది. కానీ ఇపుడు ఒక పేపర్‌కు రూ.1 వేయి, 2 పేపర్లు రాస్తే 2 వేలు ఫీజు నిర్ణయించడం సరికాదన్నారు. ప్రభుత్వంఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశ పరీక్షల ఫీజులు తగ్గించి తక్కువ ఫీజులతో పోటీ పరీక్షలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారని హామీకి విరుద్ధంగా అధిక ఫీజు పెట్టారని, లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులు టెట్ పరీక్షకు సన్న ద్ధమవు తున్నారని, ఇప్పటికే గత ప్రభుత్వ పాలనలో పరీక్ష ఫీజులు కట్టి కోచింగ్ తీసుకొని పరీక్షల్లో అవకత వకల వల్ల నిరు ద్యోగులు ఆర్థికభారంతో ఉన్నారని, ఈరోజు నుంచి టెట్ పరీక్ష ఫీజు దరఖాస్తుల ప్ర క్రియ ప్రారంభం కానున్న నేప థ్యంలో పాత ఫీజునే తీస కోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పరీక్ష సెంట ర్లను కూడా నిరుద్యోగులకు అందుబాటులో ఉండే విధంగా సెంటర్ల సంఖ్య కూడా పెంచాలని, దీనివల్ల నిరుద్యోగులపై ప్రయాణ భారం తగ్గనుందని ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండాలని కోరారు.

# బీజేపీ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా చాడ రజిత నియామకం

మోటకొండూరు ప్రభాతవార్త:



మోటకొండూర్ భారతీయ జనతా పార్టీ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా చాడ రజిత కొండల్ రెడ్డిని నియమిస్తూ మండల అధ్యక్షులు తండా కృష్ణ గౌడ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ.. మండలంలో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, అదేవిధంగా భాజపా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలో తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి నాగరాజు, మండల కోశాధికారి బాల్ద నరసింహులు, మండల యువ మోర్చా అధ్యక్షులు భూమండ్ల సతీష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగారం ప్రదీప్, గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

పెన్‌పహాడ్,27మార్చి,(ప్రభాతవార్త):

అనంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు సయ్యద్ షాబొద్దిన్ గత కొద్దిరోజుల క్రితం మరణించారు.బుధవారం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుడి నివాసంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించినవారిలో మాజీ మంత్రి,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి,పెన్‌పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్‌రావు,పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జల సైదిరెడ్డి,తదితరులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మోతె,27మార్చి,(ప్రభాతవార్త):

ఆగి ఉన్న గుర్తు తెలియని వాహనాన్ని బైక్ ఢీ కొట్టిన ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో సూర్యాపేట జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణా జిల్లా నందివాడ గ్రామానికి చెందిన ఉండవల్లి నవీన్ కుమార్(25) దివిస్ లేబరేటరీలో హెల్పర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 26న తన స్నేహితుడు కోన శివను పల్సర్ బైక్‌పై ఇల్లందులో ఇంటివద్ద దించాడు. ఇల్లందునుండి బైక్‌పై తిరిగి వస్తున్న క్రమంలో మండల కేంద్రంలోని సూర్యాపేట-ఖమ్మం రహదారి వెంబడి గల క్యాంపు సమీపంలో తెల్లవారుజామున ఆగి ఉన్న గుర్తు తెలియని వాహనాన్ని ఢీ కొట్టడంతో నవీన్ తలకు తీవ్ర గాయాలు అయ్యాయి.నవీన్‌ను 108లో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి తెలిపారు.

# సిసి కెమెరాల ఏర్పాటుతో ఎంతో ప్రయోజనం

చింతలపాలెం మార్చి 27 ప్రభాతవార్త



మారుతున్న సమాజంలో అన్ని రంగాలలో సిసి కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని ఎస్ఐ సైదిరెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యాపారస్తులకు, దుకాణాల సముదాయాల యజమానులకు సిసి కెమెరాలపై అవగాహన కల్పించారు. నేరాలు జరిగినపుడు సిసికెమెరాల వాస్తవాలు బయటపెట్టేందుకు ఉపయోగపడతాయన్నారు. నేరాలలో నిందితులను రుజువు చేసేందుకు దోహదం చేస్తాయని తెలిపారు. సిసి కెమెరాలతో వచ్చీ పోయే వారి కదలికలను తెలుసుకోవచ్చన్నారు. ఒక్కొక్క సిసి కెమెరాల వంద మంది పోలీసు సిబ్బంది నేత్రాలతో సమానం అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు సహకరిస్తాయన్నారు. కోర్టులో సిసి కెమెరాల సాక్ష్యం బలంగా నిలుస్తుందని, నేరస్తులు తప్పించుకునే అవకాశం ఉండదన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిసి కెమెరాలు సహకరిస్తాయని వివరించారు.

సూర్యాపేట వార్త

మోతే, పెన్‌పహాడ్, సూర్యపేట,ఆత్మకూర్,

# ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తవహించాలి

## సిఐ డి.శ్రీను

నూతనకల్,27మార్చి,(ప్రభాతవార్త):



ప్రమాదాలు జరుగకుండా ప్రతి ఒక్క వాహనదారుడు జాగ్రత్త వహించాలని తుంగతుర్తి సిఐ డి.శ్రీను అన్నారు.బుధవారం మండల కేంద్రంలో మహిళలకు,యువకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు పిల్లలకు వాహనాలను ,మోటార్‌బైకలను ఇవ్వకూడదని,హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయవద్దని సూచించారు.కొత్తవారినుండి వచ్చే ఫోన్ కాల్స్ ను,ఓటిపి చెప్పమని అడిగేవారికి ఓటిపిలు చెప్పవద్దని,అలాంటి కాల్స్ వచ్చినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.యువత పక్కదారి పట్టకుండా తల్లిదండ్రులు జాగ్రత్తవహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ జూకూరు సైదులు,పోలీస్ సిబ్బంది విజయ్,వెంకటేశ్వర్లు,కె.వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన

(తిరుమలగిరి)(ఆత్మ),27మార్చి,(ప్రభాతవార్త):



రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను బుధవారం తహసీల్దార్ గాజుల ప్రమీల ఎస్ఐ కైగూరి వీరశేఖర్‌తో కలిసి పరిశీలించారు. మండలంలోని రాగడప తదితర గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడి మౌలిక వసతులపై ఆరా తీశారు.పోలింగ్ కేంద్రాలలో కనీస వసతులైన మంచినీరు, మరుగుదొడ్లు,విద్యుత్,ర్యాంప్‌ల ఏర్పాటు తదితర వసతుల కల్పనపై క్షేత్రస్థాయి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 48 పోలింగ్ కేంద్రాలను ఆరు రూట్లుగా విభజించి రూట్ మ్యాప్‌లవారిగా పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.వారి వెంట ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్ తదితరులు ఉన్నారు

# సెల్‌ఫోన్ అప్పగింత

(తిరుమలగిరి)(ఆత్మ),27మార్చి,(ప్రభాతవార్త):



పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితుడికి అప్పగించిన ఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే మండల ంలోని రాగడప గ్రామానికి చెందిన పోలేపల్లి నాగయ్య సోమవారం మధ్యాహ్నం పనులు ముగించుకుని ఇంటికి వస్తుండగా,తన సెల్ ఫోన్ ఎక్కడో పడిపోయినట్లు ఆ విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.విచారించిన పోలీసులు లొకేషన్ ఆధారంగా గ్రామంలో సెల్‌ఫోన్ ఉన్న ప్రదేశాన్ని కనిపెట్టి ఫోన్ స్వాధీనపరుచుకుని స్టేషన్‌లో బాధితుడికి అప్పగించినట్లు ఎస్ఐ వీరశేఖర్ తెలిపారు.పోగొట్టుకున్న ఫోన్ తీసుకురావడంలో సహకరించిన సిబ్బంది ఇబ్రహీంను అభినందించారు.

# దోపిడిలేని సమాజాన్ని కోరిన వేగుచుక్క భగత్ సింగ్

## -పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్



భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

స్వాతంత్రమంటే పాలకులు మారడం కాదు, సమాజంలో అసమానతలు పోయి ప్రతి మనిషీ స్వేచ్చగా బతకడం అని చెప్పిన భగత్ సింగ్ ఆశయాల కోసం పోరాడాల్సిన అవసరం నేటి విద్యార్థి, యువతరం మీద ఉందని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. భారత స్వాతంత్ర్య యోధులు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా పోచంపలల్లి పట్టణంలోని రమాదేవి ఫంక్షన్ హాల్‌లో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు పట్టణ కార్యదర్శి పగడాల శివ అధ్యక్షత వహించగా, ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ.. ఇరవై మూడేళ్ల వయసులో దేశ స్వాతంత్రం మహాయోధులు భగత్ సింగ్ అని, వారి చైతన్య స్ఫూర్తితో దేశంలోని సమస్యలపై పోరాడాలని, దేశంలో కార్పొరేట్ల కోసం ప్రభుత్వ ఆస్తులన్నిటినీ ప్రైవేటు పరం చేస్తున్న మోడీ, దేశ సమస్యల నుండి ప్రజల్ని పక్కదారి పట్టించడం కోసం దేవుడు మతం అంటూ ప్రజల మధ్యచ విద్వేషాలను రెచ్చగొడుతూ హిందూ, ముస్లింల గొడవలకు కారణమవుతున్నాడు, ఏ ఎన్నికల ప్రచారానికి వచ్చినా దేవుడి పేరుతో రెచ్చగొట్టే ప్రసంగాలు తప్ప, ప్రజల అభివృద్ధికి దోహదపడే ఏ పథకాల గురించి, సంస్కరణల గురించి మాట్లాడడం లేదు. ఆ విధంగా దోపిడీ పీడన లేని నూతన సమాజం కోసం యువతరం, ప్రజలూ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, జిల్లా నాయకులు ఆకుల కృష్ణ, రాచకొండ ఉదయ్, ఆరె ఉదయ్ కిరణ్, సూరిబాబు, సుధాకర్, సతీశ్, నోముల శివకుమార్, నాగరాజు, పగడాల సతీష్, గోవర్ధన్, మహేష్, సతీష్, సాయి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన పంటలు పండించాలి



భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పెద్ద రావులపల్లి గ్రామ క్లస్టర్ రైతు వేదికలో పంటలపై పురుగుల తెగుళ్ల జీవ నియంత్రణ పద్ధతులు విభాగం, ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ నుండి డాక్టర్ ఏ.రామకృష్ణబాబు అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్‌కుమార్, అలాగే పోచంపల్లి వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు బుఖ్యా దేవ్ సింగ్ ఆధ్వర్యంలో గిరిజన ఉప ప్రణాళిక క్రింద వరిలో సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి ఇంద్రియాల, గౌసికొండ, రామలింగంపల్లి గిరిజన రైతులకకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త ఏ.రామకృష్ణబాబు మాట్లాడుతూ.. వరి పంటలో ఎక్కువగా ఆశించే కాండం తొలుచు పురుగు అలాగే అగ్గి తెగులు లాంటి వాటికి రైతులు ఇప్పటి ముబ్బడిగా పురుగు మందులు వాడి పెట్టుబడి ఖర్చులు పెంచుకుంటున్నారూ, తద్వారా పురుగులు మందులు తట్టుకునే గుణంతో పాటు పర్యావరణాన్ని కూడా కలుషితం అవుతుంది అన్నారు. అధికమించడానికి సమగ్ర వ్యవస్య పద్ధతిలో ముఖ్యంగా జీవ నియంత్రణ పద్ధతులను వాడితే పంటలో ఉన్న పురగులు తెగుళ్లను సహజంగా అరికట్టడానికి వీలవుతుందని చెప్పారు. అలాగే ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. రైతులు కాండం తోలుచు పురుగు నివారణకు లింగాకర్షణ బుట్టలను ఎలా ఉపయోగించాలి, తద్వారా ఈ పురుగులను ముందుగానే పసికట్టి అవసరమైనప్పుడు నివారించుకోవాలో వివరించారు. అలాడే ఏడిఏ దేవ్ సింగ్ మాట్లాడుతూ.. ప్రతి రైతు పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని పెట్టుబడిని తగ్గించి వ్యవసాయ పనులు చేసుకుంటే మంచి ఆదాయంతో పాటు కలుషితం లేని పంటలను మంచి దిగుబడిని సాధించి మార్కెట్లో మంచి రేటు పొందచ్చని చెప్పారు. తదుపరి ఈ కార్యక్రమంలో మొత్తం 60 మంది గిరిజన రైతులకు ఉప ప్రణాళిక కింద వరి పంటకు ఒక ఎకరాకు సరిపడే అంటే కాండము తులుచు లింగాకర్షక బుట్టలను, ట్రైకో గ్రామ పురాన్న జీవులను, వేప నూనె, సుడోమోనోస్ ఫ్లోరోసిన్స్, అనే జీవ నియంత్రణ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ అలీ ఖాన్, అలాగే విస్తరణాధికారులు శిరీష, పవిత్రం, రాజశేఖర్, క్రాంతి, గిరజన రైతులు పాల్గొన్నారు.

# భువనగిరి లోక్ సభ అభ్యర్థిగా బరిలో దిగుతున్న పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత వి.సదానంద రెడ్డి

ఆలేరు ప్రభాతవార్త:

ప్రస్తుత రాజకీయ పార్టీలకు అవినీతి చేయడం, స్కాములు చేయడం, లంచాలు తీసుకోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం, ప్రజల శ్రమను, సంపదను దోపిడీ చేయడం ఒక అలవాటుగా మారిందని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి ఆరోపించారు. ప్రజలను ప్రలోభాలకు, భ్రమలకు మభ్యపెట్టి ఎన్నికల సమయంలో గెలుపొంది అధికార దుర్వినియోగం చేయటం, ఈ రాజకీయ పార్టీల వారికి అలవాటుగా మారింది. ప్రస్తుత సమాజంలో యువతి, యువకులకు ఉద్యోగ అవకాశాలు లేక, ఉపాధి అవకాశాలు, వనరులు లేక సతమతమవుతుంటే ప్రస్తుత అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు చీమకుట్టినట్లు కూడా లేదు. వీరు ఒకరిపై ఒకరు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటూ ప్రజల డబ్బును కొల్లగొట్టడమే పనిగా పెట్టుకున్నట్లుగా ఎన్నో సందర్భాలలో రుజువయింది. వీరికి డబ్బు సంపాదనే ధ్యేయంగా ఉన్నట్లుగా కనబడుతున్నది. ప్రజల శ్రమను, సంపదను, జ్ఞానాన్ని ఎలా దోచుకోవాలని, ఏ విధంగా దోపిడీ చేయాలని అనే దాని మీద ఉన్న ధ్యాస ప్రజల క్షేమం, సంక్షేమం, శ్రేయస్సు మీద లేదు. కావున ప్రజలారా! మీరందరూ ఈ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలలో పీపుల్ ప్రొటెక్షన్ పార్టీని ఆదరించి అభి మానించి గెలిపించుకుంటే తప్పని సరిగా ప్రతి ఒక్కరికి ఉపాధి అవక ాశాలు, వనరులు లేదా ఉద్యోగ భద్రత తప్పనిసరిగా కల్పించగలదని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ తరపున నేను వాగ్దానం చేస్తున్నాను. కావున భువనగిరి లోక్ సభ అభ్యర్థిగా నన్ను రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో గెలపించుకోవాలని కోరారు.



# కార్పొరేషన్ ప్రకటించడం పట్ల బీర్ల ఐలయ్యకు పెరిక కులస్తుల సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటలోని పెరిక పురగిర క్షత్రియ కులస్తులు బుధవారం ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యను కలిసి ప్రత్యేకంగా మెమొంటో అందజేసి శాలువాతో సత్కరించారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు పట్ల వారి సంతోషం వ్యక్తం చేసి అభినందించారు. అభయాంజనేయ స్వామి ఆలయ సమీపంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలని కోరగా ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించినట్లు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు చెప్పారు. రాజాపేట మండల క్షత్రియ అధ్యక్షులు సోమసాని రాజమల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మేడిశెట్టి సత్యనారాయణ, మంచాల భద్రయ్య, బెడిద కృష్ణ, బిల్ల శ్రీనివాసులు, దాచేపల్లి శ్రీనివాసులు, బెడిద వీరేశం, సోమసాని సురేందర్, సంధుల వెంకటేశం, మేటిశెట్టి సురేందర్, దిడ్డి నర్సింలు, చింతం వేణు, అంకతి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.






# గంజాయి స్వాధీనం

## - వ్యక్తి అరెస్ట్, కేసు నమోదు


మేళ్లచెరువు మార్చి 27 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో బుధవారం మహా సిమెంట్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపాన 200 గ్రాముల గంజాయి సరఫరా చేస్తున్న గోరిడన్ కుమార్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసామని నిందితుడిని కోర్టులో హాజరుపరిచినట్లు సిఐ రజితారెడ్డి, ఎస్ఐ పరమేష్ తెలిపారు. గంజాయి సరఫరాచేసినా, సేవించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాని ఈ సందర్భంగా సిఐ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

## -కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విఫ్

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



యాదగిరిగుట్టలోని ప్రభుత్వ విఫ్ కార్యాలయంలో ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో ఆత్మకూరు మండలం నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆత్మకూరు మండలం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్ గౌడ్, బీసీ సెఎల్ అధ్యక్షుడు రంగ పరశురాములు గౌడ్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆలేటి నరసింహ గౌడ్, కోరే అశోక్, కొండపల్లి సాంబ, గట్టు శేఖర్ తదితరులు పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పీఏసీస్ చైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దశాని సిద్ధులు గౌడ్, ఆత్మకూర్ మాజీ సర్పంచ్ జన్నా యికొడే నగేశన, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పోతగని మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు

తుర్కపల్లి ప్రభాతవార్త:

పిఎంసి స్కీంలో భాగంగా తుర్కపల్లి మండలం మోడల్ స్కూల్‌లో బుధవారం యుక్త వయస్సు బాలికల ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ సుధీర్ రెడ్డి, విద్యార్థుల సాధికారత సాధించడం పట్ల, ఆడ పిల్లలపై వివక్షత, సెల్ ఫోన్ నిర్వహణ పట్ల నష్టాలు, బాలికల్లో రక్తహీనతపై అవగాహన తగు నివారణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.మధుప్రకాష్, ఉపాధ్యాయురాలు ప్రసన్నకుమారి, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించండి

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సిపిఐ సూచన

పాలకవీడు మార్చి 27 (ప్రభాతవార్త)

దేశంలోని ప్రజలందరికీ ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించే దిశగా పాలకులు ఆలోచన చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు, తెలంగాణ వ్య.కా.సం.సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన పాలకవీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ల జానయ్యతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఓట్ల కోసం వివిధ జనాకర్షణ పథకాలను ప్రకటిస్తున్న బూర్జువా పార్టీలు ప్రజలకు ఉచితంగా విద్య,వైద్యం అందించే దిశగా ఆలోచన చేయాలని, ఉచిత విద్యను కార్పోరేట్ పాఠశాలలు, కళాశాలస్థాయిలో పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలకు అందిస్తే వారు ఉన్నతవిద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సంపాదించి తమ తమ కుటుంబాలకు అవసరమైనవి సమకూర్చుకుంటారని, అంతేగాని ప్రభుత్వాలు ఇచ్చే బిచ్చాల కోసం ఎదురు చూడరని, ఉచిత గొర్రెల పంపిణీ, ఉచిత చేప పిల్లల పంపిణీ, కిలో రూపాయి బియ్యం లాంటి జనాకర్షణ పథకాలు ఎత్తివేసి అట్టి నిధులను ఉచిత విద్య,వైద్యం కోసం మళ్లించాలని ఆయన సూచించారు. కేవలం ఓట్లకోసం జనాకర్షణ పథకాలకు లక్షల కోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వాలు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకొని ప్రజలకు



అవసరమైన విద్య, వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చి వారికి జీవిత భద్రత కల్పించాలని కోరారు. ప్రజలు కూడా చైతన్యం కావాలని, బీరుకోసం, బిర్యానికోసం రూ.500లు నోటుకోసం ఆశపడకుండా తమ కోసం, తమ పిల్లల భవిష్యత్ కోసం ఆరాటపడే పార్టీలను గెలిపించాలని, మహిళ ఓటర్లు మరింత చైతన్యవంతంగా ఆలోచన చేయాలన్నారు. సమాజంలో సగభాగమైన మహిళలు కుల, మత ఉన్మాదానికి వ్యతిరేకంగా ఓటు వేసేవిధంగా చైతన్యవంతం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు ఎం.వెంకటేశ్వర్లు, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జడ వెంకన్న, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవనబోయిన వెంకటేశ్వర్లు ఉన్నారు.

## చైతన్యవంతమైన కళలతో ప్రజలని చైతన్యపరిచేది కళాకారులే

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 27 (ప్రభాతవార్త)

చైతన్యవంతమైన కళలను ప్రదర్శించి సమాజంలో ప్రజలను చైతన్యపరిచేది కళాకారులే అని ఆదర్శ కళానాట్యమండలి అధ్యక్షులు గొట్టెముక్కల రాములు అన్నారు.ప్రపంచ నాటక దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కళలకు ప్రజల ఆదరణ, అభిమానమే పారితోషికమని భావించి కళాకారులు తమ ప్రదర్శనలు ఇస్తారన్నారు. ప్రభుత్వం కళాకారులను ఆదుకోవాలని సూచించారు. ఏప్రిల్ 16ను తెలంగాణ కళాకారుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాళ్లబండి రామారావు, ఉపాధ్యక్షులు



సోమగాని రామన్న, కోశాధికారి జాన్‌సైదా, సహాయ కార్యదర్శి భద్రాచలం, గోవనబోయిన వెంకటేశ్వర్లు, శ్రీను, అన్నమ్మ, గురవయ్య, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 27 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ పట్టణంలోని మున్సిపాల్టీ 19వ వార్డులో శ్రీనగర్ కాలనీ వీధిలో తాహెర్ అలీ మసీద్‌లో ఉపవాస దీక్ష ఉన్న ముస్లిం సోదరులకు గౌడ సొసైటి పట్టణ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్, మాజీ కౌన్సిలర్ వల్లపుదాసు ఎల్లమ్మ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా వల్లపుదాసు కృష్ణగౌడ్ మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో కఠినమైన ఉపవాసాలు ఉంటారని, ఇది ఎంతో భక్తి భావంకు సంబంధించిందని అలాగే రంజాన్ మాసంలో ముస్లింలు జకాత్, ఫిత్రా రూపంలో పేదలకు ఆర్థిక సహాయం అందించి ప్రేమానురాగాలు అందిస్తారని ఇది గొప్పవిషయమన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మసీద్‌లో మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇఫ్తార్ విందు హిందు, ముస్లిం ఐక్యతను చూపెడుతుందని కొనియాడారు.



ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలుఖాజా, రహీం మౌలానా, ఖాసిం, జానీ, బషీర్, రసూల్, సత్తార్, యూసుఫ్, మీరాపాషా, జహీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రంగస్థల కళలను ప్రభుత్వం ప్రోత్సహించాలి

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 27 (ప్రభాతవార్త)

ప్రభుత్వం రంగస్థల కళలను ప్రోత్సహించడం ద్వారా కళాకారులను ఆదుకోవాలని రంగస్థల సీనియర్ కళాకారుడు దొంతగాని సత్యనారాయణ అన్నారు. మంగళవారం ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజూర్‌నగర్ పట్టణంలో రంగస్థల కళాకారుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ కళ కళకోసం కాదు ప్రజల కోసం అంటూ కళాకారులు ఈ వృత్తిని నమ్ముకొని ఆర్థికంగా చితికిపోయారని, ప్రభుత్వం వారికి ఫింఛన్, నివాసగృహాలు అందించాలని కోరారు. ప్రభుత్వ పథకాలను ప్రచారం చేసేందుకు అనుగుణంగా రంగస్థల కళాకారుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గోవిందు,రామారావు, ప్రసాద్, కిశోర్, వెంకటేశ్వర్లు, భద్రాచలం, ఎం.శ్రీను, రాజారమేష్ పాల్గొన్నారు.



## గణపతిస్వామివారి సన్నిధిన ఘనంగా సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు మార్చి 27 (ప్రభాతవార్త)

స్థానిక విష్ణేశ్వరస్వామి దేవాలయంలో, శ్రీఇష్టకామేశ్వరి శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో శ్రీగణపతిస్వామివారికి విశేషంపుష్పమాలలతో అలంకరణ, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, గుడిసేవలు అత్యంత జరిగాయి. రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకి రణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నేరేడుచర్లటౌన్ మార్చి 27 (ప్రభాతవార్త)

గడ్డిపల్లి 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కెవి ఫత్తేపురం ఫీడర్ కింద గల చెట్ల కొమ్మలను తొలగించే పనిలో భాగంగా ఈనెల 28న విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గం.నుండి 10.30గం.ల వరకుఫీడర్‌పరిధిలోని ఫత్తేపురం, వైకుంఠాపురం, జానల్‌దిన్నె గృహ మరియు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నందున రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.




## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మార్చి 27 (ప్రభాతవార్త)



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయకుమార్, కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీ నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి మృతి

పాలకవీడు మార్చి 27 (ప్రభాతవార్త)

పాలకీడు మండలంలోని రావి పహాడ్ గ్రామానికి చెందిన ఫారెస్ట్‌లో చెట్టుకు ఉరివేసుకొని జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి మృతి చెందాడు. పాలకీడు ఎస్ఐ లక్ష్మి నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం జార్ఖండ్ రాష్ట్రంలోని తెహార్ జిల్లా తోట గ్రామానికి చెందిన సిరాన్ భూయాన్ (23) యువకుడు డిడిసిఎల్ ఏజెన్సీలో గత కొంతకాలంగా పని చేస్తున్నాడు. ఇటీవల ఆ ఏజెన్సీవారు డెక్కన్ పరిశ్రమలో కాంట్రాక్ట్ తీసుకొని కార్మికులను పంపిస్తున్నారు. అందులో భాగంగా సిరాన్ భూయాన్ తనసోదరుడు రాజ్‌దీప్ కుమార్ బావమరిది నమ్మి భూయాన్‌తో కలిసి వచ్చి డెక్కన్ సిమెంట్ పరిశ్రమలో కార్మికులుగా పని చేస్తున్నారు. సిరాన్ భూయాన్‌కు ఇటీవల పెళ్లి కుదిరింది. పెళ్లి తనకు ఇష్టం లేదని మంగళవారం తన సోదరుడు బామ్మర్దికి వివరించాడని పెళ్లి ఇష్టంలేకనే కుటుంబ సభ్యులకు చెప్పలేక మంగళవారం సాయంత్రం బయటకు వెళ్లాడని అతనికోసం సోదరుడు, బామ్మర్ది వెతికినా కనిపించలేదన్నారు. బుధవారం తెల్లవారుజామున చెట్టుకు వైరు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు బామ్మర్ది సోదరుడు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని అన్నారు.

## మతిస్థిమితం లేని వృద్ధుడు విద్యుదాఘాతంతో మృతి

పాలకవీడు మార్చి 27 (ప్రభాతవార్త)

పాలకవీడు మండలం జాన్‌పహాడ్ దర్గా గ్రామానికి చెందిన సాదినేని రోశయ్య తండ్రి జగ్గయ్య (93) వృద్ధాప్యంగా కారణంగా మతిస్థిమితం సరిగాలేక పోవడం వలన ఇంటికి దగ్గరలోఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను పట్టుకోగా కరెంట్ షాక్‌తో చనిపోయాడు. మృతునికి ఒక కొడుకు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. వృత్తిరీత్యా వ్యవసాయంచేస్తూ జాన్‌పహాడ్ గ్రామంలో ఉంటున్నారు. పోలీసుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి విచారణ చేపట్టనైంది.

# డిఎస్పీలో సభ్యత్వం తీసుకోవడంతో మహనీయుల కలలు సహకారం

## విశారదన్ మహారాజ్

నాగారం, మార్చి 27, ప్రభాతవార్త:-

డీఎస్పీ పార్టీలో సభ్యత్వం తీసుకోవడంతో మహనీయులు కలలు సహకారం అవుతయని దర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధినాయకులు విశారదన్ మహరాజ్ అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఉమ్మడి ఖమ్మం నల్లగొండ జిల్లాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పీడిత ప్రజల (బిసి,ఎస్‌సి, ఎస్‌టి) పక్షాన నిలబడి పోరాడుతున్న ఏకైక పార్టీ మన ధర్మ సమాజ్ పార్టీ అని బహుజనుల సొంత పార్టీలో సభ్యత్వం తీసుకోవడం మహనీయుల కళలను సహకారం చేసినంత గొప్పగా ఉందని అన్నారు. అనంతరం సభ్తత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించింది మొదటిగా సభ్యత్వాన్ని నాగారం మండల కేంద్రానికి చెందిన డిఎస్పీ జిల్లా నాయకులు డి. విజయరామరాజు మహారాజ్ నాగారం మండల కన్వీనర్ చిప్పలపల్లి నాగార్జున మహారాజ్ గైగుల్ల నిరంజన్ మహారాజులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బరిగెల దుర్గా ప్రసాద్ మహారాజు ఉమ్మడి నల్లగొండ జిల్లా రీజినల్ ఇంచార్జ్ రాంబాబు మహారాజ్ కార్యదర్శి రాసాల వినోద్ కుమార్ యాదవ్ సూర్యాపేట జిల్లా ముఖ్య నాయకులు కిరణ్, శ్రీనివాస్, బాలు, నరేష్, బెల్లీ వీరయ్య యాదవ్ నాగారం మండల నాయకులు పేరాల శ్రీనివాస్ మహారాజ్ వీరేష్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎంఎల్‌ఏ మందుల సామెల్

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజైన బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజల్లో తుంగతుర్తి ఎంఎల్‌ఏ మందుల సామేల్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గుండగొని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో ఎంఎల్‌ఏ సామేల్‌కు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పడమర ముఖ ద్వారం కలిగిన శివాలయంగా ప్రసిద్ధి గాంచిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా తన వంతు సహకారం ఉంటుందని ఎంఎల్‌ఏ హామీ ఇచ్చారు. వచ్చే బ్రహ్మోత్సవాల నాటికి ఈ ఆలయాన్ని ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేస్తామన్నారు. ఎంఎల్‌ఏగా తొలిసారిగా రామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చిన సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎంఎల్‌ఏ సామేల్‌ను ఘనంగా సన్మానించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పైళ్ళ సోమిరెడ్డి, పేలపూడి సత్యనారాయణ చౌదరి, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కారుపోతుల వెంకన్న, సభ్యులు బయ్యని రాజు, కోమటి మత్స్యగిరి, ఉయ్యాల అంజయ్య, బీసు యాదగిరి, తోట్ల యాదగిరి, బండెల శ్రీను, శ్రీనాథ్, ఆలయ అర్చకులు మోత్కూరు రామలింగం శర్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వనాదేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కళ్యాణం

## -గురజాలకు తరలివచ్చిన భక్తులు

శాలిగౌరారం ప్రభాతవార్త:

శాలిగౌరారం మండలం గురజాల గ్రామంలో మూసీ నది ఒడ్డున 400 సంవత్సరాలపూర్వం వెలసిన శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వనాదేశ్వర స్వామి పున:విగ్రహ ప్రతిష్ట, ధ్వజ స్థంభ ప్రతిష్ట, స్వామివారి కళ్యాణం భక్త జన సమూహం మధ్య కన్నుల పండుగగా జరిగింది. ఈ ఆలయంలో గణపతి, సుబ్రమణ్య, వీరభద్ర, చండీశ్వర్, నవగ్రహ, సర్ప(నాగదేవత) మూర్తులను వేద మంత్రాల మధ్య ప్రతిష్టించారు. విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట చేసిన అనంతరం మహాపూర్ణహుతి తదితర పూజలు చేశారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి కళ్యాణంనకు తాలంబ్రాల బియ్యం తీసుకవచ్చి సమర్పించారు. చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్ పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపురోహితులు కొడవటికంటి సుబ్రమణ్యాశర్మ, మాజీ సర్పంచులు మారం వేణుగోపాల్ రెడ్డి, గూని మల్లయ్య, ఎంపీటీసీ నక్క శంకరమ్మ, మల్లేష్, కోక యాదయ్య, ఆలయ కమిటీ సభ్యులు పొన్నెబోయిన వెంకన్న, యల్మకంటి యాదయ్య, అలకుంట్ల కృష్ణ, పనికర కమలాకర్, అలకుంట్ల వెంకన్న, యల్మకంటి వీరయ్య, ముత్యాల వెంకన్న, నిమ్మనగోటి అంతయ్య, నిమ్మనగోటి శ్రీనివాస్, నాగరాజు, మారోజు వెంకటాచారి, తొగిటి నర్సింహ్మా చారి, యల్లయ్య దాతలు పాల్గొన్నారు.



# తోపుచర్లలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

మాడ్గులపల్లి ప్రభాతవార్త:

మండలంలోని తోపుచర్ల గ్రామంలో బుధవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్టా శ్రీనివాస్ రెడ్డి, వల్లపుదాస్ శంకర్, యేసు, రాములు, అశోక్‌లతో పాటు సోమయ్య, ఆశయ్య, శంకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# బాల్యవివాహాన్ని ఆపిన అధికారులు

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండగడపలో ఒక అమ్మాయికి బాల్య వివాహం చేయబోతున్నారని సమాచారం రావడంతో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, పోలీస్ శాఖ వారు బాల్యవివాహాన్ని నిలుపుదల చేయడం జరిగింది. కుటుంబ సభ్యులకు బాల్య వివాహ చట్టాలపైన, బాల్య వివాహం చేసినచో జరిగే అనర్థాలపై అవగాహన కల్పించి అమ్మాయిని, కుటుంబ సభ్యులను బాలల సంక్షేమ సమితి యాదాద్రి భువనగిరి ముందు హాజరపరిచి రక్షణ సంరక్షన నిమిత్తం చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్‌లో చేర్పించారు. అలాగే బాల్య వివహాలు జరిగినాట్లయితే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కి ఫోన్ చేయాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగ సిబ్బంది కవిత, ఏఎస్ఐ వెంకన్న, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ దశరథ, నందిని, స్థానిక అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.




# లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాలి

నాగారం, మార్చి 27, ప్రభాతవార్త:-



నాగారం మండల పరిధిలోని డీకొత్తపల్లి స్టేజి సమీపంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాలని బుధవారం లబ్దిదారులు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. అనంతరం తాసిల్దార్ బ్రహ్మయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్లు మంజూరై చాలా రోజులు అయినప్పటికి ఇండ్ల పట్టాలు అందజేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. త్వరగా ఇళ్ళ పట్టాలు అందజేయకపోతే ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ వెంకన్న, దోమల పెళ్ళి గోవర్ధన్ పడిశాల వెంకటేష్, దందోలు మహేష్, దేవరకొండ ఎల్లయ్య, నరసయ్య రజిత తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి ఎస్సారెస్పీ కాలువకు చేరుకున్న కాళేశ్వరం జలాలు

తుంగతుర్తి, మార్చి 27 ప్రభాతవార్త:

తుంగతుర్తిలోని ఇండియన్ గా ్యస్ ఏజెన్సీ పక ్కనున్న ఎస్సారెస్పీ కాలువకు బయన్నవాగు నుంచి అధికారులు విడుదల చేసిన కాళేశ్వరం జలాలు బుధవారం తుంగతుర్తికి చేరుకున్నాయి. ప్రస్తుతం వదిలిన 500క్యూసెక్కుల నీళ్లు కొద్దికొద్దిగా రావడంతో ఈసారి ఎలాగైనా నీటిని పెంచి చివరి భూముల వరకు నీళ్ల చేరే విధంగా చూడాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కాశీ ఆర్యవైశ్య అన్నదానం సత్రం జాయింట్ సెక్రటరీగా ఈగ దయాకర్ గుప్తా నియామకం పట్ల హర్షం

తుంగతుర్తి, మార్చి 27 ప్రభాతవార్త:

శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి ఆర్య వైశ్య వాసవి నిత్యాన్న దాన సత్రం, వారణాసి కమిటీ జాయింట్ సెక్రటరీగా సూరా ్యపేటకు ఈగా దయాకర్‌గుప్తా బుధవారం నియామక పత్రం అందుకున్నారు. పవిత్ర పుణ్య క్షేత్రం కాశీలో భక్తుల సౌకర్యార్థం బుధవారం వారణాసి (కాశీ) గురుబాగ్‌లో నూతనంగా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న దాన సత్రంను ఫౌండర్ చైర్మన్ రత్నకు మార్ ఆధ్వర్యంలో ప్రారంభి ంచారు. ఈ సందర ్భంగా కాశీలో వారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందు కున్నట్లు ఈగ దయాకర్ గుప్త తెలిపారు. అన్నదాన సత్రం ట్రస్ట్‌కు నావంతు సేవా, సహకారం అందిస్తానని తెలియజేస్తూ నమ్మకంతో నియమించిన చైర్మన్ రత్న కుమార్‌కు ధన్యవాదములు తెలిపారు.



# జ్యోతీష్మతి విద్యార్ది మృతదేహం లభ్యం

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**

జ్యోతీష్మతి ఇంజనీరింగ్ కళాశాల నుండి ఈ నెల 1 న బయటికి వెళ్ళి అదృశ్యమైన ఎనగంటి అభిలాష్ 20 మృత దేహం లభ్యమైనట్లు ఎల్ యం డి పోలీస్‌లు తెలిపారు. తిమ్మాపూర్ సీఐ స్వామీ ,ఎల్ యం డీ ఎస్సై చేరాలు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల ఒకటో తేదిన జ్యోతీష్మతిఇంజనీరింగ్‌కళాశాలలో డిప్లొమా మొదటి సంవత్సరం చదువుతున్న ఎనగంటి అభిలాష్ 20 కళాశాల హాస్టల్ నుండి అదృశ్యమైనట్లు తండ్రి ఎనగంటి శ్రీనివాస్ ఈ నెల 3 న ఎల్ యం డీ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి అప్పటి నుండి ఇప్పటి వరకు పలు కోణాల్లో ధర్యాప్తు చేయగా బుధవారం మహాత్మనగర్ శివారులోని జ్యోతీబాపూలే పాఠశాలసమీపంలోని గవ్వ రవిందర్‌రెడ్డి వ్యవసాయ బావిలో మృత దేహాన్ని గుర్తించి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా బట్టలు ,సెల్ పోన్ ఆదారంగా అభిలాష్ మృత దేహాన్ని తల్లిదండ్రులు,బందువులు గుర్తించారు. వెంటనే అక్కడి నుండి అబిలాష్ మృత దేహాన్ని పోస్టు మార్టం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై చేరాలు తెలిపారు. అభిలాష్ మృతి పై అనుమానాలు ఉన్నట్లు తండ్రి ఫిర్యాదూ చేయగా ఆ కోణంలో దర్యాప్తు చేస్తామన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ పేరుతో అధికార దుర్వినియోగం చేసింది బిఆర్ఎస్

**-కేటీఆర్ మాటలు**

**తగ్గించుకుంటే మంచిది**

**-గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి**



**ప్రభాతవార్త-బాలసముద్రం:**

రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ పేరుతో అధికార దుర్వినియోగం బిఆర్ఎస్ చేసిందని ఫోన్ ట్యాపింగ్ అంశం కేంద్రం పరిధిలోకి వస్తుందని కేటీఆర్ మాటలు తగ్గించుకుంటే మంచిదని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. బుదవారం హనుమకొండ హంటర్ రోడ్ సత్యం కాన్వెన్షన్ హాల్‌లో బిజెపి వరంగల్ పార్లమెంట్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్, ఎమ్ఐఎం ఒక్కటి అని కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందింది. ఇప్పుడు అదే ఎంఐఎంతో కాంగ్రెస్ వంత పడుతుందన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి భారీ మెజారిటిలో గెలుస్తుంది. ఆరూరి రమేష్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో జరిగిన అభివృద్ధి ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కార్యకర్తలు సిద్దంగా ఉన్నారు. మోడీ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి ప్రపంచం చూస్తుంది. మోడి నాయకత్వంలో ఈ సారి 400 సీట్లు దాటడం ఖాయం. వరంగల్‌లోను బిజెపి ఎంపీగా కచ్చితంగా గెలుస్తాం. ఉమ్మడి వరంగల్ జిల్లాకు కాజిపేట వ్యాగన్ పరిశ్రమ, గిరిజన యూనివర్సిటీ వచ్చింది. ఇంకా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, మామునూర్ ఎయిర్‌పోర్టు ఎడ్యుకేషన్ హబ్‌గా వరంగల్‌ను తీర్చిదిద్దుతాం. ఎస్సీ వర్గీకరణ మోడీతోనే సాధ్యమన్నారు. దేశంలోని అన్ని వర్గాలు మోడి నాయకత్వంలో అభివృద్ధి సాధిస్తుందన్నారు. 1984లో బిజెపి 2 సీట్లు గెలిచినప్పుడు. వరంగల్ ఒకటే. మళ్లీ ఇప్పుడు 2024లో 400 సీట్లలో ఒకటిగా ఉంటంది. మాజీ ఎమ్మెల్యే మర్తినేని ధర్మారావు మాట్లాడుతూ కాంగ్రెస్ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పొరపాటున గెలిచింది. బిఆర్ఎస్ మీద కోపంతో కాంగ్రెస్ వేసారు కానీ కాంగ్రెస్ మీద ప్రేమతో కాదన్నారు. కానీ కాంగ్రెస్ పాలన కూడా బిఆర్ఎస్‌లాగే ఉందన్నారు. అదుకే ఈ సారి మోడి పాలనకు ఓటు వేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారు. దేశంలోని 80 కోట్ల మంది పేదలకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్న మోడికి ప్రజలు ఓటు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ డా.టి.రాజేశ్వం రావు, వరంగల్ పార్లమెంట్ ప్రభారి డా.వి.మురళీధర్‌గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, గురుమూర్తి, శివకుమార్, రావుల కిషన్, రత్నం సతీష్‌షా, మురళీధర్‌రెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమాం స్వామి, కొలను సంతోష్‌రెడ్డి, ఆర్‌పి.జయంత లాల్, కొండి జితేందర్‌రెడ్డి, దేషిని సదానంద ంగౌడ్, బాకం హరిశంకర్, పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై అవగాహన

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో సెక్టార్ అధికారులను ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల(ఈవీఎంల) పనితీరుపై బుదవారం సాయంత్రం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని సెక్టార్ అధికారులకు పోలింగ్ తేదిన ఈవీఎంల (కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివిప్యాట్) పనితీరు, ఏ విధంగా నిర్వహించాలనే వివిధ అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. పోలింగ్ రోజున మాక్ పోల్ మొదలుకొని పోలింగ్ అనంతరం సెక్టార్ అధికారులు నిర్వర్తించే విధులను గురించి ట్రైనర్లు అవగాహన కల్పించారు. సెక్టార్ అధికారులను మోడల్ ఈవీఎంలతో వాటి పనితీరు గురించి



ప్రత్యక్ష అవగాహనను కల్పించారు. ఈ కార్యక్ర మంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేషన్, మాస్టర్ ట్రైనర్లు భాస్కర్‌రెడ్డి, రవి, రాంబాబు, పృద్వి, శివకోటి, శ్రీధర్, పాల్గొన్నారు.

# వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా నివారణ చర్యలు చేపట్టాలి

## మండల ప్రత్యేక అధికారి సుధాకర్‌రెడ్డి

**నూతనకల్,27మార్చి,ప్రభాతవార్త:**

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా నివారణ చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయా గ్రామ పంచాయతీలలో ఉన్న బోర్లను, చేతి పంపులను పరిశీలించి నీటి ఎద్దడి ఉన్న గ్రామ పంచాయతీలలో అద్దె బోర్లు తీసుకోవాడానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడివో సునీత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గుండురావు, పంచాయతీ కార్యదర్శులు శర్మ, ఫరూక్, అనిల్, సత్యవతి, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తవహించాలి

## సిఐ డి.శ్రీను

**నూతనకల్,27మార్చి,ప్రభాతవార్త:**



ప్రమాదాలు జరుగకుండా ప్రతి ఒక్క వాహనదారుడు జాగ్రత్త వహించాలని తుంగతుర్తి సిఐ డి.శ్రీను అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మహిళలకు, యువకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు పిల్లలకు వాహనాలను ,మోటార్‌బైక్‌లను ఇవ్వకూడదని, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయవద్దని సూచించారు. కొత్తవారినుండి వచ్చే ఫోన కాల్స్‌ను, ఓటిపి చెప్పమని అడిగేవారికి ఓటిపిలు చెప్పవద్దని, అలాంటి కాల్స్ వచ్చినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. యువత పక్కదారి పట్టకుండా తల్లిదండ్రులు జాగ్రత్తవహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ జూకూరు సైదులు, పోలీస్ సిబ్బంది విజయ్, వెంకటేశ్వర్లు, కె.వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన

**త్రిపురారం,27మార్చి,ప్రభాతవార్త:**



రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను బుధవారం తహసీల్దార్ గాజుల ప్రమీల ఎస్ఐ క్రైగూరి వీరశేఖర్‌తో కలిసి పరిశీలించారు. మండలంలోని రాగడప తదిత గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడి మౌలిక వసతులపై ఆరా తీశారు. పోలింగ్ కేంద్రాలలో కనీస వసతులైన మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ర్యాంప్‌ల ఏర్పాటు తదితర వసతుల కల్పనపై క్షేత్రస్థాయి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 48 పోలింగ్ కేంద్రాలను ఆరు రూట్లుగా విభజించి రూట్ మ్యాప్‌లవారిగా పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. వారి వెంట ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్ తదితరులు ఉన్నారు

# సెల్‌ఫోన్ అప్పగింత

**త్రిపురారం,27 మార్చి,ప్రభాతవార్త:**



పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితుడికి అప్పగించిన ఘటన బుధవారం మండలంలో చోటు చేసుకు ంది. వి వరాల్లోకి వెళితే మండల ంలోని రాగడప గ్రామానికి చెందిన పోలేపల్లి నాగయ్య సో మవారం మద్యాహ్నం పనులు ముగి ంచుకుని ఇంటికి వస్తుండగా, తన సెల్ ఫోన్ ఎక్కడో పడిపోయినట్లు ఆ విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. విచారించిన పోలీసులు లొకేషన్ ఆధారంగా గ్రామంలో సెల్‌ఫోన్ ఉన్న ప్రదేశాన్ని కనిపెట్టి ఫోన్ స్వాధీన పరుచుకుని స్టేషన్‌లో బాధితుడికి అప్పగించినట్లు ఎస్ఐ వీరశేఖర్ తెలిపారు. పోగొట్టుకున్న ఫోన్ తీసుకురావడంలో సహకరించిన సిబ్బంది ఇబ్రహీంను అభినందించారు.

## లైసెన్సు కలిగిన ఆయుధాలను వెంటనే డిపాజిట్ చేయాలి

### జిల్లా ఎస్పీ చందనాదీప్తి



**నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:** పార్లమెంట ఎన్నికల కోడ్ విడుదలైన నేపథ్యంలో నల్లగొండ జిల్లా పరిధిలోని మొత్తం 136 ఆయుదాలకు లైసెన్స్‌లు కలిగి ఉన్నాయని వాటిని వెంటనే సమీప పోలీసు స్టేషన్‌లో లేదా జిల్లా పోలీసు కార్యలయంలో డిపాజిటన చేయాలని జిల్లా యస్పి ఆదేశాలు జారీచేశారు. రాబోయే పార్టమెంట్ ఎన్నికల దృష్ట్యా ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకొనుటకు, శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా, ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కాబట్టి ఆయుధాల చట్టం 1959 సెక్షన్ 21 ప్రకారం.లైసెన్స్ ఆయుధాలు కలిగి ఉన్నవారు వెంటనే డిపాజిట్ చేయాలని, అలా చేయని వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడుతాయని ఒక ప్రకటనలో తెలిపారు. డిపాజిట్ చేసిన ఆయుధాలను ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం తీసుకోవచ్చని సూచించారు. ఈ విషయంలో జాతీయ బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే భద్రతా సిబ్బంది, గార్డు డ్యూటీలో ఉన్నవారికి మినహాయింపు వర్తిస్తుందని తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతుల పరిశీలన



**ప్రభాతవార్త, సూర్యాపేట :** సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం కలెక్టర్ ఎస్.వెంకటరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. చివ్వెంల గ్రామంలో ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. వివరాలను ఏఎంఎఫ్, బీఎంఎఫ్‌ల గురించి తహసిల్దార్ సీ.హెచ్.కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో పనులు జరిగిన అనంతరం కొన్ని చోట్ల కంకర రాళ్ళు వదిలి వేశారని, ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించి పని పూర్తి అయిన వెంటనే సదరు రాళ్ళను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. కోదాడ నియోజకవర్గంలోని మోతె మండలం నామవరం గ్రామంలో ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ర్యాంపు నిర్మాణం తప్పనిసరిగా ఉండాలని కనీస వసతులు ఏర్పాటు చేయాలని ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మోతె తహసిల్దార్ కే.సంఘమిత్ర, ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఎంపీవోలు హరిసింగ్, గోపి, డీఈ పాండు, ఏఈలు మౌనిక, మణికంఠ, జనార్ధన్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో పంచాయతీ సెక్రెటరీ

**మోత్కూర్ ప్రభాతవార్త:** మోత్కూర్ మండలం పొడిచేడు గ్రామ సెక్రెటరీ సిహెచ్.కిరణ్‌కుమార్ బుధవారం ఏసీబీ వలలో చిక్కారు. ఏసీబీ డిఎస్పి అధికారి జగదీష్ చంద్ర తెలిపిన వివరాల ప్రకారం పొడిచేడు గ్రామానికి చెందిన గృహాన్ని నిర్మించుకున్న బాధితుడు గృహ నిర్మాణం కోసం పంచాయతీరాజ్ సెక్రెటరీ సీహెచ్.కిరణ్‌కుమార్ రూ.5వేలు లంచం అడగగా 6 నెలల క్రితం సెక్రెటరీ కింద పని చేసే వ్యక్తికి బాధితుడు మహేష్ డబ్బులు ఇచ్చాడని, ఆరు నెలల తర్వాత పంచాయతీరాజ్ సెక్రెటరీ అట్టి డబ్బులు నాకు ముట్టలేదని, మరోసారి డబ్బులు ఇవ్వాలని బాధితుని వేధించడంతో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించాడని ఆయన తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు బుధవారం రూ.3వేలను, రెండవసారి లంచం ఇవ్వడానికి మోత్కూర్‌లో బాధితుని వాహనంపై ఏసీబీ అధికారులు కూర్చుని సెక్రెటరీకి డబ్బులు ఇవ్వడానికి ప్రయత్నించారు. రెడ్ అండ్‌గా బుధవారం మధ్యాహ్నం మోత్కూర్ మండల కేంద్రంలో పట్టుకున్నారు. సెక్రెటరీ డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు మోత్కూర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో సాయంత్రం 3:30 గంటల నుండి 6 గంటల వరకు విచారించి కేసు నమోదు చేసినట్లు ఏసీబీ డీసీపీ జగదీష్ చంద్ర తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై రామారావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



## మంత్రి ఉత్తమ్ కృషితో అభివృద్ధిపథంలో హుజూర్‌నగర్



మొదటి పేజీ తరువాయి



రాష్ట్రంలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రిగా ప్రభుత్వ వ్యవహారాలలో నిత్యం తీరిక లేకుండా రాష్ట్ర పాలనలో భాగస్వామ్యం అవుతూనే హుజూర్‌నగర్ ప్రాంత ప్రజల, నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తూ అభివృద్ధిలో సైతం ఉత్తముడుగా ఆయన పేరు తెచ్చుకుంటున్నారు. నియోజకవర్గకేంద్రంలో ఫణిగిరిగట్టు వద్ద పేదలకు 2,160 ఇండ్లు నిర్మించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో పనులు చేపట్టి 80శాతం పూర్తయిన తర్వాత ప్రభుత్వం మారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు పూర్తి చేసుకొని ఈ ఇండ్ల నిర్మాణం పట్టించుకోకపోగా తిరిగి అధికారంలోకి రాగానే రూ.74.80 కోట్లతో ఇండ్ల నిర్మాణం పూర్తి చేయడానికి యుద్ధప్రాతిపదికన నిధులు విడుదలచేయగా ప్రస్తుతం ఆ పనులు కొనసాగుతున్నాయి. అలాగే రూ.5 కోట్ల 30 లక్షలతో లింగగిరి రోడ్డు నుండి మఠంపల్లి రోడ్డులో వెంకటేశ్వరస్వామి దేవాలయం వరకు పట్టణ రహదారి డ్రైనేజీ, విస్తరణ పనులు సైతం మరోవైపు వేగవంతంగా జరుగుతున్నాయి. హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రధాన రహదారి రెండు వైపులా నిర్మాణం పనులు ఒకవైపు జరిగి నిలిచిపోగా ఈ విషయంలో ప్రత్యేక చొరవతో పనులను సుమారు రూ.కోటి 20లక్షలతో మంచినీటి పైపులైన్ పనులురెండవ వైపు రహదారి నిరా ్మణం పనులు కూడా జరుగుతునా ్నయి. రూ.37 కోట్లతో సాంకేతిక విద్య నియోజకవర్గ విద్యార్థులకు అందించేందుకు గాను ఐటిఐ కళాశాలను పూర్తిస్థాయిలో నిరి ్మంచేందుకు పలు శిక్షణ కోర్సులు, సిబ్బంది, కళాశాల నిర్మాణం కోసం అనుమతి, నిధుల మంజూరు చేయడం జరిగింది. త్వరలోనే ఐటిఐ కళాశాల నిర్మాణ పనులు స్థల సేకరణచేసి నిర్మించనున్నారు. అలాగే నియోజకవర్గంలో పాత లిఫ్టుల మరమ ్మతుతోపాటు కొత్తగా బెట్టెతండా లిఫ్ట్ నిర్మాణం కోసం రూ.33.83 కోట్లు, నక్కగూడెం లిఫ్ట్ నిర్మాణం కోసం రూ.37.70 కోట్లు మంజూరు చేసి 5,241 ఎకరాలకు చివరి భూములకు నీరు అందించి రైతులను ఆదుకొని రైతు పక్షపాతిగా మరోసారి మంత్రి ఉత్తమ్ నియోజకవర్గ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు బిటి రోడ్లు, శిధిలమైన బ్రిడ్జిల స్థానంలో కొత్తవి, అలాగే అవసరమైన చోట కల్వర్టుల నిర్మాణం కోసం రూ.79.57 కోట్లతో త ్వరలో అన్ని గ్రామాలకు చక్కని రహదారులను నిర్మించేందు కు నిధులు విడుదలై పనుల ప్రారంభానికి సిద్ధమై ఉన్నాయి. హుజూర్‌నగర్ వంద పడకల ఆస్పత్రిలో రోగులకు వైద్య పరీక్షల కోసం సిటి స్కాన్ యంత్రం ఏర్పాటు కోసం రూ.2.25 కోట్లు మంజూరు చేసి ఆస్పత్రి అభివృద్ధికై కృషి చేశారు. అలాగే హుజూర్‌నగర్ పట్టణంలో అసంపూర్తిగా ఉన ్న టౌన్‌హాల్‌ను అభివృద్ధి, సుందరీ కరణ కోసం, పార్కింగ్ వసతుల కోసం రూ.కోటి మంజూరు చేశారు. అంతేగాకుండా నియోజకవర్గకేంద్రంలో క్రైస్తవులకు ఎకరం స్థలంలో రూ.50 లక్షలు స్మశానవాటిక నిర్మాణం కోసం మంజూరు చేయించారు. అలాగే నూతన కోర్టు భవనం కోసం, న్యాయవాదుల గృహ నిరా ్మణం కోసం 2 ఎకరాల 30 కుంటల భూమిని కేటాయించి అన్ని వర్గాల అభివృద్దే లక్ష ్యంగా ముందుకు వెళుతూ నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందుతున్నారు మం త్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి. అధికారంలోకి వచ్చి కేవలం వంద రోజులలోనే కోట్లాది రూపాయల అభివృద్ధి నిధులు రాగా ఇంకా రాబోయే 5 సంవత్సరాల కాలంలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే విషయంలో ఉత ్తమ్‌కుమార్‌రెడ్డి తనకు తానే సాటి అనే విధంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందనే విషయంలో ఎలాంటి సందేహం లేదు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:** యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సిద్ధం అని మరియు 2023-2024 యాసంగి దాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ఆదేశించారున. ఈ నెల 28 నుండి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 2023-2024 యాసంగి దాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై బుధవారం ఆయన జిల్లా పౌరసరఫరాల శాఖ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణంలోని ఉదయాదిత్య భవన్లో ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. దాన్యం కొనుగోలులో గతంలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా పకడ్బందీగా దాన్యాన్ని కొనుగోలు చేయాలని దాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు సూచించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. దాన్యం సగటు నాణ్యతా ప్రమాణాల ప్రకారం తేమ, తాలుశాతం సరిగా ఉండేలా చూసుకోవాలని, ఈ విషయంపై కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. రైతుల ద్వారానే దాన్యాన్ని కొనుగోలు చేయాలని, మధ్య దళారుల ప్రమేయం ఉండరాదని, అంతర్ రాష్ట్రసరిహద్దుల వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని,



అక్కడ నిరంతరం తనిఖీలు ఉంటాయని తెలిపారు. నిర్వాహకులు ఒకవేళ బయటి రాష్ట్రం నుండి వచ్చే దాన్యాన్ని కొనుగోలు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాన్యం కొనుగోలు సందర్భంలో ఏవైనా సమస్యలు వస్తే స్థానిక తహశీల్దార్, ఆర్డీవోలు పరిష్కరించడానికి అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రభుత్వం గ్రేడ్-ఏ దాన్యానికి 2,203 రూపాయల, మద్దతు ధరను, సాధారణ రకానికి 2183 రూపాయల మద్దతు ధర చెల్లిస్తుందని, ఈ మద్దతు ధరల పట్టికలతో కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. లోక సభ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపద్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రజా ప్రతినిదులు ఎవరు ప్రారంభించకూడదని అలాగే ప్రారంభంలో ప్రజా ప్రతినిధులెవరు పాల్గొనకూడదని స్పష్టం చేశారు. అలాగే దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి రాజకీయపరమైె ప్లెక్సీలు ఉండకూడదని, ఈ విషయంలో నిర్వాహకులు జాగ్రత్తగా ఉండాలని, లేనట్లయితే ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. దాన్యం కొనుగోలులో పౌరసరఫరాలు, డిఆర్డిఏ, వ్యవసాయ, జిల్లా కో-ఆపరేటివ్, మార్కెటింగ్, తూనికలు కొలతలు, ట్రాన్స్పోర్ట్ శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, డిఆర్డిఏ నాగిరెడ్డి, డి.సిఓ కరుణాకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవన్, జిల్లా తూనికలు కొలతలు అదికారి రామకృష్ణ, జిల్లా మార్కెటింగ్ అదికారి శ్రీకాంత్, జిల్లా ట్రాన్స్పోర్ట్ అదికారి తదితరులు పాల్గొన్నారు.

